ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




మంగళవారం 28 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 33 | Tuesday 28 April 2026 | Vol.No 28 Issue No .33 | హైదరాబాద్ Hyderabad | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## ఫోటో జర్నలిస్ట్ రఘురాయ్ మృతికి మోడీ సంతాపం

- క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని కితాబు



మిగతా 2లో..

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అజారుద్దీన్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా, • హాజరైన సిఎం రేవంత్ తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్27 : ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మిగతా 2లో..



## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

- సెంట్రల్ హాలును త్వరగా పూర్తి చేయాలి, • పబ్లిక్ గార్డెన్‌లో సభ్యులకు క్లబ్ ఏర్పాటు
- స్పీకర్, మండలి చర్మన్‌తో సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఏప్రిల్27 : అసెంబ్లీ ప్రాంగణం పార్లమెంట్ తరహాలో పనితీరు ఉండేలా అవసరమైన మార్పులు చేపట్టాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో చేపట్టాల్సిన పనులపైన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా మిగతా 2లో..

## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

- ధాన్యం కోనే దిక్కు లేకుండా పోయింది
- బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం
- ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు
- బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



మిగతా 2లో..

# బిఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదు

- ఉద్యమంలో ఏది మాట్లాడినా చెల్లింది
- కవిత పార్టీ కుటుంబ గూడుపురాణి
- కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలనే కోరుకుంటా
- ఆయన చావాలని తానెప్పుడూ కోరుకోలేదు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణ తరవాతే చర్యలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్27 : బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదని, ఉద్యమ సమయంలో అప్పుడు ఎలా మాట్లాడినా ప్రజలు సహించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌గా మాట్లాడారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటుపైనా ఆయన స్పందించారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటే అని విమర్శించారు. వాళ్లు తెచ్చిపెట్టుకున్న నటనను ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పార్టీకి మనుగడ లేదు. అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో సంబంధాలు లేవు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి. ఆయన చావును నేనెందుకు కోరుకుంటానన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది. ఆయన మర మనిషో కాదో.. కుటుంబ సభ్యులకే తెలుసు. వివక్ష లేని పాలన మాది.. మాకు ప్రతిపక్షమే లేదు అని సీఎం అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని సీఎం అన్నారు. సాంకేతిక మిగతా 2లో..



## మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

- మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం
- మహిళలను అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపాం
- మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి
- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం
- మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు
- అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే
- స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్




హైదరాబాద్,ఏప్రిల్27 : అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. మిగతా 2లో..

## పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా జీ. ముకుంద రెడ్డి బాధ్యతల స్వీకరన...



మిగతా 2లో..



## బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

- 29న రెండో విడత ఎన్నికలు
- బిజెపి అధికారంలోకి వస్తుందన్న మోడీ
- మళ్లీ సిఎం ప్రమాణానానికి వస్తానంటూ వెల్లడి

మిగతా 2లో..

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

- వీరంతా బిజెపిలో చేరినట్లుగా గుర్తించిన చైర్మన్
- రాజ్యసభలో 113 కు చేరిన బిజెపి సంఖ్యాబలం



న్యూఢిల్లీ,ఏప్రిల్27 : ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో విలీనమవ్వడానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో రాజ్యసభలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఈ విలీనంతో బీజేపీ సంఖ్యాబలం 113కి పెరిగింది. మిగతా 2లో..

## అమెరికా అధ్యక్షుడిపై కాల్పుల ఘటన

- భద్రతపై ఉలిక్కి పడేలా చేసిన వ్యక్తి
- ట్రంప్‌పై వ్యతిరేకతతోనే దాడికి యత్నం
- నోట్ ద్వారా ప్లాన్ వెల్లడించిన దాడి నిందితుడు



వాషింగ్టన్,ఏప్రిల్ 27 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న శ్వేతసౌధం కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల ఘటన నిందితుడు కోల్ టొమాస్ అలెన్ మిగతా 2లో..

## రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

- తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర వ్యవసాయ రంగం, • రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు అధ్వాన్నం
- పంట కొనుగోళ్ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి, • ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాటం, • మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్27 : రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వీటిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించామని తెలిపారు. ప్రతి ప్రజా సమస్యను ఐడెంటిఫై చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్ అధ్యక్షతన మరో సమావేశం ఉంటుందని వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాడాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యకవర్గ సమావేశంలో కీలక తీర్మానాలు చేశామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్నివర్గాలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామని పేర్కొన్నారు. మిగతా 2లో..




## విజయం కన్నా వైఫల్యాలే పాఠాలు నేర్పుతాయి

- జీవితంలో కృషి, పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చు
- ఆంధ్రా వర్సిటీ ప్రపంచప్రఖ్యాత వర్సిటీగా ఎదగాలి
- శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

విశాఖపట్నం,ఏప్రిల్27 : కృషి, పట్టుదల ఉంటే ప్రతిదీ సాధ్యమేనని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. మనసు ఉంటే మార్గం ఉంటుందని.. విజయాల కంటే వైఫల్యాలే ఎక్కువ నేర్పుతాయని అభిప్రాయపడ్డారు. విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. విద్యారంగంలో ఏయూ ముందుందని రాధాకృష్ణన్ మిగతా 2లో..

## అనేక వర్సిటీలకు ఆంధ్రా దిక్సూచి

- వర్సిటీలు మన చారిత్రక సంపద
- ఈ యూనివర్సిటీ కోసం ఎందరో కృషి చేశారు
- యూనివర్సిటీ అభివృద్ధికి 500 కోట్లు కేటాయింపు
- శతాబ్ది ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి




విశాఖపట్నం,ఏప్రిల్27 : దేశంలోని అనేక యూనివర్సిటీలకు ఆంధ్రా యూనివర్సిటీ నే దిక్సూచి అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో శతాబ్ది మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏయూ.. దేశంలోనే టాప్-5 యూనివర్సిటీల్లో ఒకటిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఏయూకు రూ.500 కోట్ల నిధులు ఇస్తామని మిగతా 2లో..

## రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం

విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేలా చర్యలు

విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

మిగతా 2లో..

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



## విజయం కన్నా వైఫల్యాలే పాఠాలు నేర్పుతాయి

తెలిపారు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రముఖ విద్య సంస్థగా ఏయూ ఎదగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. జీవితంలో కృషి, పట్టుదలతో అన్నీ సాధించవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉప రాష్ట్రపతి సూచించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపైనా ప్రశంసలు కురిపించారు రాధాకృష్ణన్. గూగుల్‌ను విశాఖకు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషి చేసిన ఏపీ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. అమరావతిని శాశ్విత రాజధానిగా ప్రకటించి స్థిరమైన అభివృద్ధికి నాంది పలికారని కొనియాడారు. గడిచిన ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ సాధించిందని రాధాకృష్ణన్ తెలిపారు. ఇది ప్రభుత్వ పారదర్శకత, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రతిబింబిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో విశాఖ గ్లోబల్ డెస్టినేషన్‌గా మారుతుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆకాంక్షించారు.ఏయూలో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ విశ్వ విద్యాలయం మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఆకాంక్షించారు. వందేళ్ల ప్రయాణంలో ఏయూ సమాజానికి ఎంతో సేవ చేసింది. అనేక మంది ఏయూ విద్యార్థులు దేశ రాజకీయాల్లో రాణించారు. నాణ్యమైన విద్య అందించడంలో ఈ విశ్వవిద్యా లయానికి మంచి పేరు ఉందని ఉపరాష్ట్రపతి కొనియాడారు. అంతకుముందు విశాఖ చేరుకున్న ఉపరాష్ట్రపతికి మంత్రి లోకేశ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

### పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా జీ. ముకుంద రెడ్డి బాధ్యతల స్వీకరన...

హైదరాబాద్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ) : సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా జీ. ముకుంద రెడ్డి నేడు బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుత స్పెషల్ కమిషనర్ గా ఉన్న సిహెచ్ ప్రియాంకను బదిలీ చేయడంతో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా ఉన్న ముకుంద రెడ్డిని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ తో పాటు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా కూడా ముకుంద రెడ్డి బాధ్యతలను స్వీకరించారు.

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

ఆప్ సభ్యుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఆప్ నుంచి రాఘవ్ చద్దా, సాందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలివాల్ సహా ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి ఫిరాయించారు. వీరి విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం తెలపడంతో వారంతా బీజేపీ సభ్యులయ్యారు. విలీనం తర్వాత తమను బీజేపీ ఎంపీలుగానే పరిగణించాలని కోరుతూ ఈ ఏడుగురూ రాజ్యసభ ఛైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు. దానికి తాజాగా ఆమోదం లభించింది. కాగా, తమ పార్టీ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆప్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించింది. కేంద్ర సంస్థలను ఉపయోగించి తమ నాయకులను ఒత్తిడి చేసి బీజేపీలోకి చేర్చుకున్నారని ఆరోపించింది. ఈ అంశంపై చట్టపరమైన పోరాటం కూడా కొనసాగుతుందని తెలిపింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ విలీన ప్రక్రియను సోమవారం రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో రాజ్యసభ వెబ్‌సైట్ ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల సంఖ్య 10 నుంచి మూడుకు పడిపోయింది. ఇక బీజేపీ సంఖ్య 106 నుంచి 113కు చేరింది. ఇక రాజ్యసభలో ఎన్డీఏ బలం ఇప్పుడు 141 నుంచి 148కి పెరిగింది. దీంతో రాజ్యసభలో మెజారిటీ మార్క్ అయిన 123 సంఖ్యకు బీజేపీ చేరువు అవుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీలో చేరినట్లు ఆమ్ ఆద్మీ పార్టీలు సమర్పించిన విలీన లేఖపై రాజ్యసభ చైర్మెన్ రాధాకృష్ణన్ న్యాయపరమైన అభిప్రాయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఆ లేఖపై సంతకం చేశారు. అయితే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీల సంఖ్యలో 2/3 మెజారిటీ ఉన్నది. దీంతో ఎంపీల విలీన ప్రక్రియకు దాదాపు క్లియరెన్స్ వచ్చేసింది. రాఘవ్ చద్దా, సందీప్ పాతక్, స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, విక్రమ్‌జీత్ సాహ్నే, అశోక్ మిట్టల్, రాజేందర్ గుప్తాలు బీజేపీలో చేరారు. ఆప్ ఎంపీలు రాసిన లేఖ రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్‌కు తగినట్లు ఉందని రాజ్యసభ్య చైర్మెన్ భావిస్తున్నట్లు తెలిసింది. ఆ షెడ్యూల్ ప్రకారం 2/3 మెజారిటీ ఉంటే, విలీనాన్ని ఆమోదించవచ్చు. మరోవైపు ఆ ఏడుగురు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ చైర్మెన్‌ను కోరిన విషయం తెలిసిందే.

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అజారుద్దీన్ ప్రమాణం

మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు. సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేసారు. ఈసందర్భంగా పార్లమెంట్ తరహా లో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని అభిప్రాయపడ్డారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెంబర్స్ కి మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డె లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. మెంబర్స్ కోసం వాకింగ్ ట్రాక్,క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలన్నారు. వచ్చే సెషన్ నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలని అన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో ఉండాలని సిఎం రేవంత్ గతంలోనే సూచనలు చేశారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు ఉండాలని కూడా సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతని పటిష్టం చేయాలన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ రఘురాయ్ మృతికి మోడీ సంతాపం

న్యూఢిల్లీ,ఏప్రిల్27 : ప్రముఖ భారతీయ ఫోటో జర్నలిస్ట్ రఘు రాయ్ మృతికి ప్రధాని మోడీ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆయన కన్నుమూసిన సంగతి తెలిసిందే. క్యాన్సర్ మహమ్మారితో పాటు వృద్ధాప్య సంబంధిత సమస్యల కారణంగా 83 ఏళ్ల వయసులో ఆయన ప్రాణాలు కోల్పోయారు. రఘు రాయ్ మరణంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. సోమవారం ఎక్స్ వేదికగా ఆయనకు నివాళు లర్పించారు. రఘు రాయ్ భారతదేశ జీవనశైలిని తన కెమెరా ద్వారా అద్భుతంగా బంధించిన క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని ప్రధాని పేర్కొన్నారు. మోదీ తన పోస్టులో..పేర్కొన్నరు. రఘు రాయ్ ఫోటోగ్రఫీలో అసాధారణమైన సున్నితత్వం, వైవిధ్యం ఉండేవి. ఆయన ఫోటోగ్రఫీ భారతదేశంలోని వివిధ జీవన పార్శ్వాలను ప్రజలకు చేరువ చేసింది. రఘు రాయ్ మరణం ఫోటోగ్రఫీ, సాంస్కృతిక ప్రపంచానికి తీరని లోటు. ఈ విషాదకర సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబసభ్యులు, అభిమానులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వారితో ఉన్నాయి. ఓం శాంతి' అని రాసుకొచ్చారు. రఘు రాయ్ 1942లో పంజాబ్‌లోని ఝుంగ్‌లో జన్మించారు. సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఆయన 23 ఏళ్ల వయసులోనే ఫోటోగ్రఫీ వైపు వచ్చారు. 'ద స్టేట్స్‌మన్' వార్తా పత్రికలో ఫోటోగ్రాఫర్‌గా చేరారు. దాదాపు 60 ఏళ్ల పాటు ఫోటోగ్రాఫర్‌గా కొనసాగారు. ఎన్నో అద్భుతమైన చిత్రాలను ఆయన తీశారు. దేశంలో చోటుచేసుకున్న ఎన్నో ముఖ్య ఘట్టాలను, విషాదాలను తన కెమెరాతో బంధించారు. దలైలామా, మదర్ థెరీసా, సత్యజిత్ రే, హరి ప్రసాద్ చౌరాసియా, బిస్మిల్లా ఖాన్ వంటి ప్రముఖుల జీవితాల్లోని అరుదైన కోణాలను కెమెరాతో స్పృశించారు.

## బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

కోల్‌కతా,ఏప్రిల్27 : బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం ముగిసింది. 29న రెండోవిడత ఎన్నికలు జరుగ నున్నాయి. దీంతో 27న సాయంత్రం ప్రచారం ముగిసింది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ ప్రచారం ముగిసంది. భాజపా అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు ఇరువైపులా ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి వేలాదిమంది ప్రజలు వస్తారని ఊహించలేదని సంతోషం వ్యక్తంచేశారు. బెంగాల్‌లోని బారక్‌పుర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి ప్రవేశించి.. భాజపాలో చేరిన తర్వాత ఓ కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా చేశానని ప్రధాని వెల్లడించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని.. దేశ ప్రజలే తన కుటుంబమని పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని..ఈ రోడ్‌షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. వారు అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్నే టీఎంసీ నేతలు విడిచిపెట్టారని ప్రధాని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

## బిఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదు

లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని.. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పిందన్నారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయన్నారు.మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై తాను ఎప్పుడూ నెగటివ్‌గా ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిదని, రాజకీయంగా ఎదుర్కోవడం సులభమవుతుందని వ్యాఖ్యానించారు. విశ్రాంతి తీసుకుంటున్న ప్రజా ప్రతినిధి గురించి చెడు కోరుకోవడం తన స్వభావం కాదని తెలిపారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు అడిగానని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే

## అనేక వర్సిటీలకు ఆంధ్రా దిక్సూచి

ఈ సందర్భంగా ప్రకటించారు. మరో రూ.500 కోట్లు కార్పస్ అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. వర్సిటీలు మన చారిత్రక సంపద అని అభివర్ణించారు. వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలో రూ.64 కోట్ల పనులు ప్రారంభించామని సీఎం చంద్రబాబు వివరించారు. సాధారణ వ్యక్తి.. అసాధారణ శక్తిగా మారాలని విద్యార్థులకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విశాఖపట్నంకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఇకనుంచి గ్లోబల్ సిటీ.. ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ యూనివర్సిటీ స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తొలి వీసీ కట్టమంచి రామలింగారెడ్డి ఈ యూనివర్సిటీకి బలమైన పునాదులు వేశారని చెప్పారు. రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్.. దేశ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తు చేశారు. ఈ యూనివర్సిటీలో 58 దేశాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాష్ట్రంలో ఏయూని స్థాపించేందుకు అనేక మంది కృషి చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. తొలి వీసీ కట్టమంచి ఈ విశ్వవిద్యాలయానికి బలమైన

## రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం

అమరావతి,ఏప్రిల్27 : విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. యూనిట్ ధరను రూ.4.60కు తగ్గించేలా కసరత్తు చేస్తోంది. సోమవారం నాడు విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు సమిక్ష నిర్వహించారు. ఈ సమిక్షలో అధికారులకు సీఎం కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈవీ వాహనాల వినియోగంపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ వినియోగ దారులకు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా

## రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

అరాచక కాంగ్రెస్ పాలనకు సంబంధించి భేటీలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ధన్యవాదాలు చెబుతూ తీర్మానం చేశామని అన్నారు. సమావేశం సందర్భంగా కీలక విషయాలను చర్చించామని తెలిపారు. కేసీఆర్ పార్టీ ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు వివరించారని పేర్కొన్నారు. రైతుబంధు తీసుకొచ్చి రైతులను ఆదుకోవడాన్ని ఐరాస ప్రశంసించిందని చెప్పారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా జరగడం లేదని తెలిపారు. ఏ ఆంక్షలు లేకుండా మక్క, జొన్న పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట కొనుగోళ్లు సరైన రీతిలో చేపట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంట కొనుగోళ్లు త్వరగా చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ పార్లమెంటులో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించామని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో బీఆర్ఎస్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని అన్నారు. తేజస్వి మాట్లాడిన సమయంలో సభలో ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా అతనితో క్షమాపణలు చెప్పించి ఉండేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల నిష్క్రియాపరత్వంపై సమావేశంలో నిరసన వ్యక్తమైందని చెప్పారు. బీజేపీ ఉద్దేశపూర్వకంగానే మహిళా బిల్లుకు అడ్డుపుల్ల వేసిందని కేటీఆర్ విమర్శించారు. మహిళా బిల్లుకు మద్దతుగా ఆనాడే బీఆర్ఎస్ తీర్మానాలు చేసి పంపిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. సర్ పై కూడా కూలంకషంగా సమావేశంలో

## మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసింది. గతంలో షీ టీమ్స్ ఏర్పాటు చేస్తే.. 'స్టాండ్ విత్ హర్' అని ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ పోలీసులు స్పందన పేరుతో మరో కార్యక్రమం తీసుకొచ్చారు. వారికి తక్షణ రక్షణ కోసం ఈ టీమ్స్ పని చేస్తాయి. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుంది అని చెప్పేందుకే నేను ఈ కార్యక్రమానికి హాజరయ్యానని సీఎం అన్నారు. అమెరికా లాంటి దేశాల్లోనే మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు ఎన్నో ఏళ్లు పట్టింది. స్వాతంత్య్రం రాగానే భారత్‌లో మహిళలకు నెహ్రూ సమాన హక్కు కల్పించారు. ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. కానీ ఇంకా కొన్ని చోట్ల వారిపై వివక్ష ఉంది. కానీ మనదేశంలో దేశ ప్రధాని గా, లోక్ సభ స్పీకర్ గా, రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు గా మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది.. మహిళా విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి పరిపాలన లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం చేసిందన్నారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం 2013 లోనే బిల్లును కాంగ్రెస్ ఆమోదించిందని గుర్తు చేశారు.
ఇప్పటికి కొన్ని విషయాల్లో మహిళలపైన వివక్ష ఉంది..
రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మహిళలకు రక్షణ కల్పించాలి, పిల్లలకు భద్ర త ఇవ్వాలని మా ప్రభుత్వం భావించిందన్నారు. స్పందన ద్వారా తక్షణమే బాధిత మహిళలకు మానసిక భద్రత కల్పిస్తారు.. సమస్య వచ్చినప్పుడు నా పక్కన నిలబడుతుందన్న విశ్వాసాన్ని మా ప్రభుత్వం కల్పిస్తోంది.. తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశం ఇవ్వడం కోసం నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను.. సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించడం కాదు.. అసలు సమస్యనే రాకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనపైన ఉందన్నారు. మహిళల బాధలో అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చే సామాజిక

కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బతికి ఉంటే తమకు అధికారం రాదని ఆయన కుటుంబ సభ్యులే భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రులతో ప్రకటనలు చేయించారని ఆరోపించారు. అధికార పంపకాల విషయంలో తేడాలు రావడంతో కుటుంబంలో విభేదాలు వచ్చాయని అన్నారు. అయితే, వాళ్లంతా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాలను ప్రభుత్వంపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఇప్పటికే రెండుసార్లు ఓడించానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఓటమి కొత్త విషయం కాదని, అలాగే గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు. మహేష్ గౌడ్ వర్సెస్ కేసీఆర్‌గా జరిగిన స్థానిక సంస్థల పోరులో కూడా కేసీఆర్ ఓటమి చవిచూశారని గుర్తు చేశారు. తాము వివక్ష లేకుండా ప్రభుత్వం నడుపుతున్నామని, అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

పునాదులు వేశారని పేర్కొన్నారు. ఏయూలో వందేళ్ల పండగ జరుగుతోంది. తెలుగు వైభవానికి కూడా ఏయూ కృషి చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలో 58 దేశాల విద్యార్థులు చదువుతున్నారు. విశాఖ ఇకనుంచి గ్లోబల్‌సిటీ.. దీని అభివృద్ధి అన్‌స్టాపబుల్. దేశంలోని అనేక యూనివర్సిటీలకు ఏయూనే దిక్సూచి. వర్సిటీలు మన చారిత్రక సంపద.. వాటిని కాపాడుకోవాలి. ఏయూ చరిత్రలో ఇవాళ ఎంతో ముఖ్యమైన రోజు. వందేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకోవడం సాధారణ విషయం కాదు. ఏయూలో చదువుకుని ఎందరో భిన్న రంగాల్లో సత్తా చాటారు. ఇక్కడ చదవనందుకు నేను ఎంతో బాధపడుతున్నా. ఏయూ స్థాపన వెనక ఎంతో మంది కష్టం, త్యాగం ఉంది. ఈ యూనివర్సిటీ అభివృద్ధి కోసం అనేక మంది దాతలు సాయం చేశారు. ఈ వర్సిటీ రాష్ట్రానికే కాదు.. దేశానికి కూడా గర్వకారణం' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నేనూ కూడా ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థినే. విభిన్న ఆలోచనలున్న వారిని ఒక చోటికి తీసుకొచ్చే కేంద్రమే వర్సిటీ. ఇక్కడ చదువుకుని ఎందరో గొప్పవాళ్లు అయ్యారని దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. ఈ వేడుకల్లో దేశ ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే కుదుర్చుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లోపు కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారికి ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. అందుకోసం విద్యుత్ పొదుపు ఉపకరణాల వినియోగాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యుత్ రంగం అస్తవ్యస్తమైందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ముఖ్యంగా పీపీఏల రద్దు నిర్ణయంతో ప్రజలపై రూ. 9,000 కోట్ల భారం పడిందని విమర్శించారు.

చర్చించామని కేటీఆర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో 95 లక్షలు, బిహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో కూడా సర్ మొదలు కాబోతుందని వెల్లడించారు. సర్ విషయంలో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ దిశానిర్దేశర చేశారని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దొంగ ఓట్లు సృష్టించి గెలిచారని తెలిపారు. సర్ విషయంలో పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా ఉండాలని కేసీఆర్ సూచించారని చెప్పారు. బూత్ లెవల్ టు స్టేట్ లెవల్ క్రియాశీలకంగా పనిచేయాలని తీర్మానం చేశామని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపైనా సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కొత్త కమిటీలను తొందరలోనే చేస్తామని చెప్పారు. స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో మెంబర్‌షిప్ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు పద్ధతుల్లో సభ్యత్వ నమోదు చేస్తామని చెప్పారు. రాశి కంటే.. వాసి ముఖ్యమని కేటీఆర్ అన్నారు. క్వాలిటేటివ్‌గా మెంబర్‌షిప్ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం తెలంగాణకు రక్షణ కవచంలా నిలబడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. దీనికి సంబంధించి త్వరలోనే షెడ్యూల్ వెల్లడిస్తామని అన్నారు.కవిత 'టీఆర్ఎస్' పేరుతో పెట్టిన కొత్త పార్టీపై కేటీఆర్ స్పందించారు. చాలా పార్టీలు వస్తుంటాయి.. పోతుంటాయని ఎద్దేవా చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువ అని పేర్కొన్నారు. కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ గురించి చాలా మంది మాట్లాడుతున్నారని.. వాటిని కూడా పట్టించుకోనక్కర్లేదని చెప్పారు.

బాధ్యత అందరిపైన ఉందని, ప్రభుత్వ ప్రతి సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నాం అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళలపేరుతో ఇస్తున్నాం.. మహిళకు ఆర్థిక స్వాలంభన వచ్చినప్పుడు కుటుంబం సమాజంలో నిలబడుతుంది..మహిళా సాధికారిత ను అమలు చేయడం ముఖ్యం.. 67 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాలకు 60 వేల కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను అందజేశాం.. రాష్ట్రంలోని కోటీ మంది మహిళలకు సారె పేరుతో ఇందిరమ్మ చీరలు ఇచ్చాం.. 28 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసింది.. ఉచిత బస్సు ప్రయాణాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల ఆడబిడ్డలకు 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు.. స్వయం సహాయక సంఘాలకు 1000 బస్సులను కొనిచ్చి ఆర్టీసీకి లీజు ఇప్పించాం.. 1000. మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్ల ను స్వయం సహాయక మహిళలకు ఇప్పించాం.. ప్రభుత్వ ఆఫీసుల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను స్వయం సహాయక మహిళలతో ఏర్పాటు చేయించాం.. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ అన్నారు. నారాయణపేటలో స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించాం.. 26 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహరణను మహిళా సంఘాలకే అప్పగించాం..26 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను స్వయం సహాయక మహిళలకు ఇచ్చాం..హైటెక్ సిటీ దగ్గర 1000 కోట్ల విలువ చేసే మూడున్నర ఎకరాల్లో మహిళా శక్తి స్టాల్స్ ను ఏర్పాటు చేశాం.. అమెజాన్ తో ఒప్పందం చేసుకుని ఆడబిడ్డల తయారు చేసే ఉత్పత్తులను అమ్మే విధంగా చేశాం.. 2034 నాటికి వన్ ట్రిలియన్ , 20247 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుందని,ఇది జరగాలంటే మహిళలకు భద్రత ఉండాలని సిఎం అన్నారు. సమాజం నిలబడాలంటే మహిళలు తమ కాళ్లపైన తాము

## అమెరికా అధ్యక్షుడిపై కాల్పుల ఘటన

గురించి కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. అతడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా దాడికి ముందే ఓ నోట్‌ను తయారుచేసి, దానిని కుటుంబసభ్యులకు పంపాడు. ట్రంప్ గురించి....పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి, రేపిస్ట్, ద్రోహి వంటి పదాలను అందులో వాడాడని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాంటి లక్షణాలున్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను అని ఆ నోట్‌లో నిందితుడు రాసుకున్నాడు. అలాగే తాను ఎవరిని టార్గెట్ చేయాలను కున్నాడో ఒక జాబితాను సిద్ధం చేసుకున్నాడు. తన జోలికి రానంతవరకు అతిథులు, ఇతర సిబ్బందిని, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లపైనా కాల్పులు జరపనని పేర్కొన్నాడు. అలాగే హోటల్ భద్రత ఘోరంగా ఉందని, తాను భారీ రైఫిల్‌ను తెచ్చినా ఎవరూ గుర్తించేవారు కాదంటూ నిందితుడు వ్యాఖ్యా నించాడు. ఇక కాల్పుల ఘటన అనంతరం అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ.. నోట్‌లో ఉన్న ఆరోపణలను తోసిపుచ్చారు. నిందితుడు రాసుకున్నది మీ గురించే అని భావిస్తున్నారా..? అని మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. అతడే దానిని రాసుకున్నాడు. కానీ నేను రేపిస్ట్‌ని కాను. ఏమాత్రం సంబంధం లేనివాటిని నాకు ముడిపెట్టారు. నేను నిర్దోషిని అంటూ తనను ప్రశ్నించిన రిపోర్టర్‌పై అసహనం వ్యక్తంచేశారు. ప్రస్తుతం నిందితుడు రాసుకున్న అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగంలోని అధికారులను లక్ష్యంగా చేసుకోవాలని అతడు ప్రయత్నించినట్లు వెల్లడవుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగింది. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో త్రుటిలో ఆయన, సతీమణి మెలనియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తుపాకులు, కత్తులతో వచ్చిన ఆగంతుకుడు 'శ్వేతసౌధం విలేకరుల సంఘం' విందు జరుగుతున్న హోటల్‌లోని బాల్‌రూంవైపు వెళ్తూ కాల్పులకు దిగడంతో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ట్రంప్‌ను రక్షించడానికి సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆగమేఘాలపై స్పందించగా.. కాల్పుల చప్పుళ్లు వినగానే ప్రాణభయంతో పలువురు అతిథులు టేబుళ్ల కింద దాక్కోవాల్సి వచ్చింది. నిందితుడు కోల్ టొమాస్ అలెన్‌ను (31) అక్కడికక్కడే నిర్బంధంలో తీసుకుని సంకెళ్లు వేశారు. అతడి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఉలిక్కి పడేలా చేసింది. ఘటన తర్వాత కూడా విందు కొనసాగించాలని ట్రంప్ గట్టిగా భావించినా.. భద్రతాధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణం ఖాళీ చేయడమే మేలని సూచించి ఆయనను శ్వేతసౌధానికి తరలించారు. ట్రంప్‌పై దాడికి ప్రయత్నించడం రెండేళ్లలో ఇది మూడోసారి.

## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

హైదరాబాద్,ఏప్రిల్27 : రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.

నిలబడాలి.. ఎంత ఆర్థిక ప్రగతి సాధించినా పిల్లలు సరైన దారిలో నడవకపోతే అంతా వృథా.. పంజాబ్ లాంటి రాష్ట్రంలో మన కళ్ల ముందే డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అయింది.. వ్యసనాలబారి న పడి ఆ రాష్ట్రం కోలుకోని స్థితిలో ఉంది.. స్కూల్స్ ముందు చిన్న చిన్న దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారు.. మత్తుకు బానిసలైన వారు, గంజాయి తీసుకుంటున్న వారే ఎక్కువ మంది మహిళలు, చిన్న పిల్లలపైన అకృత్యాలకు పాల్పడుతున్నారు.. ఈగల్ ఫోర్స్ ను మా ప్రభుత్వం తీసుకువచ్చి డ్రగ్స్ పైన కఠినంగా వ్యవహరిస్తోంది.. ఎంత పెద్ద వారు ఉన్నా, సెలబ్రేటీల్స్ ఉన్నా , ప్రజా ప్రతినిధులు ఉన్నా వదలకుండా అరెస్టు చేస్తున్నాం.. ఇటీవల డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులను కూడా అరెస్టు చేశాం.. గంజాయి, డ్రగ్స్, మద్యం బానిసల వల్ల జరిగే క్రైమ్స్ పైన పీస్ కమిటీ సభ్యులు దృష్టి పెట్టాలి.. మతకల్లోలాలకే కాకుండా పీస్ కమిటీలను విస్తరించాలి.. పాఠశాలల్లో చేరే సమయంలో డ్రగ్స్ తీసుకోమని సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి.. డ్రగ్స్ , గంజాయి పైన మాట్లాడాల్సిన అవసరం ఇప్పుడు ఉంది.. డ్రగ్స్ పునరావాస కేంద్రాలను కూడా పెంచుతున్నాం.. బాధ్యతను నిర్వహించకపోతే సమాజానికి అన్యాయం చేసినవాళ్లం అవుతాం.. మత్తును వదిలించాల్సిన అవసరం ఉంది..
ఎంత వారున్నా, సెలబ్రేటీస్ ఉన్నా ప్రజల మధ్య శిక్షిస్తే సందేశాన్ని ఇచ్చి వాళ్లం అవుతాం.. అని అన్నారు. భయం, బాధ్యత లేనప్పుడు విచ్చలవిడితనం వస్తుంది.. దీన్ని ప్రభుత్వం సహించదు.. నేరగాళ్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది.. ఎంత పెద్ద కుటుంబమైనా, రాజకీయ నాయకుడైనా, ఉన్నతాధికారుల కుటుంబమైనా నేను కేర్ చేయను.. డ్రగ్స్ ను నియంత్రించాల్సిందే.. తెలంగాణ రాష్ట్రం అంటే మహిళల రక్షణ కు పర్యాయ పదం గా తీర్చిదిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎంపిలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, డిజిపి శివప్రసాద్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## శాంతి చర్చల పేరుతో దొంగాట !

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయెల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో, ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఏప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తున్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారెల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తిడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనిని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయెల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింపజేస్తోంది. హార్ముజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను మానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిం దేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హోర్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్రిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. మొత్తంగా చర్చల పీటముడి వీడేలా లేదు. ప్రపంచం ప్రశాంతంగా నిద్రపోయేలా కూడా లేదు.

## దంచి కొడుతున్న ఎండలు, అల్లాడుతున్న కోల్ బెల్టు ప్రాంత ప్రజలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (విజన్‌ఆంధ్ర ) ఏప్రిల్ 27 రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉష్ణోగ్రతల 45 నుంచి 50 డిగ్రీలు అధికంగా నమోదు కావడంతో ఇండ్ల నుంచి జనం బయటకు రావడానికి భయపడుతున్నారు. భూపాలపల్లి లో సింగరేణి కోల్ బెల్టు ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. ప్రజలు ఎండ వేడిమికి తట్టుకోలేక సతమతవుతున్నారు. ఇండ్లల్లో కూలర్ల తో ఉపషమనం పొందుతా మంటే వేడిగాలి తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రజలు అప్రమతంగా ఉండాలని పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వడదెబ్బ తాకి అనారోగ్యపాలు అయ్యే అవకాశం ఉన్నందున ఎండ బారిన పడకుండా నీటిని బాగా త్రాగాలి ఇంట్లో నిమ్మరసం లాంటివి మజ్జిగ లాంటివి త్రాగాలి అత్యవసర పరిస్థితి ల్లో తప్ప ఎవరు బయటకు రావద్దు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి జిల్లా ఆరెంజ్ అలెర్ట్ ఉన్నదని గుర్తుచేసారు.

## పేదింటి పెళ్లికి అండగా పార్వతి బైరయ్య 50 కిలోల బియ్యం అందజేత



సిద్దిపేట, విజన్‌ఆంధ్ర, ఏప్రిల్27 : కాళ్లకుంట కాలనీకి చెందిన బొల్లం గీత రాజు గౌడ్ కుటుంబంలో ఈనెల 30న జరిగే తమ కుమార్తె వివాహానికి స్థానిక భీఆర్ఎస్ నాయకులు పార్వతి బైరయ్యను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి వివాహానికి రావాలని కోరారు. ఈ సందర్భంలో పేదింటి బిడ్డ వివాహానికి తనవంతు సహాయంగా పార్వతి బైరయ్య 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సహాయం పట్ల కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్వతి బైరయ్య మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ఇలాంటి సందర్భాల్లో ఎల్లప్పుడూ సహాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బి. ఆర్. ఎస్ 26వ ఆవిర్భావ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా: భూపాలపల్లి 27 ఏప్రిల్ ( విజన్ ఆంధ్ర ): జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆద్వర్యం లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ శ్రేణుల నడుమ . పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల తెలంగాణ అన్ని రంగాల్లో ముందంజలో నిలిచిందన్నారు.రైతు, మహిళ, విద్యార్థి, కార్మికుడు ప్రతి వర్గానికీ మేలు చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి తెలంగాణలో రానున్న రోజుల్లో మళ్లీ టిఆర్ఎస్ అధికారంలోకి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ గత 14 సంవత్సరాల అధికారంలో ఉండి అనేక సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని తెలిపారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సరిగా నెరవేర్చలేక విఫలమైందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్రజ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరామరెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో బిఆర్ఎస్ ఘనంగా ఆవిర్భావ దినోత్సవం.. కాంగ్రెస్‌పై చల్లా ధర్మారెడ్డి ఘాటు విమర్శలు..

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ): పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధత, ఐక్యత ఉంటే బిఆర్ఎస్ మరింత శక్తివంతమవుతుందని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు లేకపోవడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి అంశాలు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు. ధరల పెరుగుదల, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం, పరిపాలనలో అయోమయం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై మరింత ఉత్సాహంగా పోరాటం చేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుకు పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలేరు...అరెంపుల క్లస్టర్లలో 'ప్రజా దర్బార్'

ఖమ్మం, ఏప్రిల్ 26 ( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే చేరాలనే సంకల్పంతో, పాలేరు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త బాటలు వేస్తున్నారు. సామాన్యులు తమ చిన్నపాటి అవసరాల కోసం కూడా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగకూడదన్న ధ్యేయంతో చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం రేపు (మంగళవారం) రెండు ప్రధాన కేంద్రాల్లో జరగనుంది. కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన ప్రజల కోసం అధికారులు క్షేత్రస్థాయికి రానున్నారు. మంగళవారం ఉదయం 8:00 గంటలకు కూసుమంచి మండలం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణలో ప్రజా దర్బార్ ప్రారంభం కానుంది. ఈ కేంద్రానికి పాలేరు, నాయకన్ గూడెం, భగవత్వీడు తండా, మంగళ్ తండా, కొత్తూరు, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గైగోల్లపల్లి, బోడియా తండా, చౌటపల్లి, ఎర్రగడ్డ తండా, గురవాయిగూడెం సహా 13 గ్రామ పంచాయతీల ప్రజలు హాజరుకావచ్చు. మధ్యాహ్నం 3:30 గంటల నుండి ఖమ్మం రూరల్ మండలం అరెంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మరో దర్బార్ నిర్వహించనున్నారు. ఈ కేంద్రానికి అరెంపుల, చింతపల్లి, కొండాపురం, అరేకోడు, అరేకోడు తండా, పొన్నేకల్, తల్లంపాడు, ఎం. వెంకటాయపాలెం, కస్నాతండా, కాచిరాజు గూడెం, తనగంపాడు, గూడూరుపాడు మొత్తం 12 గ్రామాల ప్రజలు తరలిరానున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ, విద్యుత్, పౌరసర ఫరాలు, పంచాయతీరాజ్ సహా అన్ని శాఖల అధికారులు ఈ వేదికలపై అందుబాటులో ఉంటారు. ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను తక్షణమే పరిశీలించి, పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. "ప్రతి విన్నపాన్ని నేరుగా పర్యవేక్షిస్తాం.. ప్రజలకు జవాబుదారీగా ఉంటాం" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### నిరంతర పర్యవేక్షణ అవసరం
### టోకెన్ పద్ధతిని పాటించాలి
### కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి
### వేసవి జాగ్రత్త లు తీసుకోండి
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ఏప్రిల్27(విజన్ ఆంధ్ర): జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారం గా జరగాలని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పెంబర్తిలో ఏర్పాటు చేసిన ఐకేపీ, ప్యాక్స్ కి సంబందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని,దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## రాజీవ్ పార్క్ లో పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ :27): రూ. 3 కోట్లతో వ్యయంతో చేపడుతున్న రాజీవ్ పార్క్ పునరుద్దరణ పనులు జరుగుతున్నాయి. సోమవారం నాడు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజీవ్ పార్క్ లో పర్యటించి పనులను పరిశీలించి మున్సిపల్ అధికారుల కు పలు సూచనలు చేశారు. రాజీవ్ పార్క్ ఎంట్రెన్స్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్న చోట ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేప్ డిజైన్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న బ్లాక్ గ్రానైట్ స్థానం లో వేరే టైల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్క్ లో ఉన్న మ్యూజిక్ ఫౌంటెన్ పాడైన నేపథ్యంలో కొత్త అధునాతన మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని రోజూ సాయంత్రం వేళలో రెండు పాటల తో ఫౌంటెన్ నడిచే విధంగా ఉండాలని కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి సూచించారు. ఇప్పుడు మంజూరు అయిన 3 కోట్ల తో కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మ్యూజిక్ ఫౌంటెన్ ల తో పాటు, 2వ ,3వ లేజర్ ఫౌంటెన్ లు, పార్క్ లో మిగిలిపోయిన అన్ని పనులకు సంబంధించి పూర్తి ప్రతిపాదనలను బుధవారం లో గా సిద్దం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేక కృత్రిమ పాండ్ ను నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. పాండ్ లో పెడల్ బోట్లు, సందర్శకులు కూర్చునే విధంగా పాండ్ చుట్టూ బెంచి లు ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేకంగా స్కేటింగ్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో మే 10 లోగా పార్క్ లో గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలని , పార్క్ ముందు భాగం లో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఫౌండేషన్ స్టోన్ వేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారుల కు జగ్గారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈ, నాయకులు తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ఖమ్మం, ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ): రఘునాథపాలెం మండలం రైతు వేదికలో రైతుల కోసం ఏర్పాటుచేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యక్రమము గూర్చి వారు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు సంక్షేమం కోసం వ్యవసాయ క్షేత్ర శాస్త్రవేత్తలు చేపట్టిన రైతుల పక్షాన ఉద్యమముగా అభివర్ణించారు. వ్యవసాయ రంగంలో రఘునాథపాలెం మండలం అగ్రగామిగా నిలవాలని ఆ విషయంలో కావలసిన సహాయ సహకారాలు రైతుల పక్షాన అందిస్తానని, ఇప్పటికే పైప్ లైన్ ద్వారా సాగర్ జలాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో గల చెరువులను నింపుతున్నామని తెలియజేస్తున్నాను... రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మరో 100 కోట్లతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేలా కృషి చేస్తానని తెలియజేసినారు... రైతులు అభివృద్ధి చెందే విధముగా ఎటువంటి నష్టం లేని పంటలను సాగు చేయాలని ఆ విధముగా సహాయం చేయడంలో నేనెప్పుడూ కృషి చేస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, గోపాల్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ఎర్రగర్ల హనుమంతరావు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు రఘురాం , వాంకుడోత్ దీపక్ నాయక్ , గాజుల కృష్ణారావు , శాస్త్రవేత్తలు అధికారులు నాయకులు రైతులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్.



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ,ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయ్యారు . సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్రిడేషన్ కమిటీకి సభ్యుల ఎంపిక..



హన్మకొండ బ్యూరోచీఫ్ ( విజన్‌ఆంధ్ర )ఏప్రిల్ 27: తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మజీద్ సాహెబ్, జనరల్ సెక్రటరీ గౌస్ మొహినుద్దీన్ సాహెబ్, రాష్ట్ర కమిటీ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా అక్రెడిటేషన్ కమిటీకి సభ్యులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హన్మకొండ నుండి వరంగల్ కమిటీ జనరల్ సెక్రటరీ ఎం.ఏ. నయీమ్ సాహెబ్ , ములుగు నుండి గఫ్ఫార్ సాహెబ్ అక్రెడిటేషన్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. వారిని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కోశాధికారి మొహమ్మద్ అమీర్ ఖాన్, సలహాదారులు వహీద్ గుల్షన్, ఎస్.ఎం. సయీద్, ఇస్మాయిల్ జాబి కమిటీ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆకట్టుకున్న సాహిత్య, సంగీత, సేవల సమ్మేళనం

**-సమాజ దర్పణం ద్వితీయ విభాగం పుస్తకావిష్కరణ**



హైదరాబాద్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : ద్యుతి మ్యూజికల్ అకాడమీ, ఇసాన్ ఫౌండేషన్, విజయ్ క్రియేషన్స్ పబ్లిషర్స్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత గాయకుడు, సమాజ సేవకుడు, లయన్ పేరి నాగేశ్వరరావు రచించిన 'సమాజ దర్పణం ద్వితీయ విభాగం' పుస్తకావిష్కరణ కార్యక్రమం కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన త్యాగరాయ గానసభలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన 'ఆ పాట మధురాలు' కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. సుమారు 75 కు పైగా పాటలను ట్విన్ సిటీస్‌కు చెందిన ప్రముఖ గాయకులు, గాయనీలు ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మాజీ చైర్మన్, ఎండీ ఎం.నాగరాజ శర్మ హాజరై నాగేశ్వరరావు రచనలను కొనియాడారు. 'సమాజ దర్పణం' అనే పేరు ఈ పుస్తక లక్ష్యాన్ని స్పష్టంగా తెలియ జేస్తుందన్నారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని ప్రతిబింబిస్తూ, ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా ఈ గ్రంథం రూపొందించ బడిందని తెలిపారు. రిటైర్డ్ ఐజి ఆకుల నరసింహ, సిండికేట్ బ్యాంక్ రిటైర్డ్ జీఎం, పేరి కామేశ్వరరావు లు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఎన్నో విషయాలను ఒకే పుస్తకంలో అందించడం గొప్ప విషయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయకులు, గాయనీలు నాగేశ్వరరావు, విజయలక్ష్మి, రవికుమార్, సవితశ్రీ, ప్రసన్న విజయ్ కుమార్, సౌమ్య, నీరజ, పి.వి. రమణమూర్తి, హరికృష్ణ తమ ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

# సత్తా చాటిన హన్మకొండ విద్యార్థులు

**-విద్యార్థులను అభినందించిన తల్లిదండ్రులు నగర ప్రజలు..**

**-కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన విద్యార్థులు**

**-మాస్టర్ టి విశ్వనాధ్ నాయుడు**



హన్మకొండ బ్యూరోచీఫ్( విజన్ఆంధ్ర)ఏప్రిల్ 27: హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో హన్మకొండ జిల్లా భీమారం కు చెందిన ఐదుగురు విద్యార్థులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా కరాటే మాస్టర్ టి. విశ్వనాథ్ నాయుడు మాట్లాడుతూ.....హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల్లో సుమారు రెండు వేల మందికి పైగా విద్యార్థులు, పాల్గొన్నట్లు తెలిపారు. కటా విభాగం లో 40సార్లు కటా చేయడం వలన గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు అయన తెలిపారు. తమ షిహాన్ కరాటే అకాడమీ విద్యార్థులు శాన్విత రెడ్డి, వైశ్విక్ రెడ్డి, ఆర్యన్, అర్జున్ సాయి, రిత్విక్ తేజ లు కరాటే కటా విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు , సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు మాస్టర్లు అభినందించారు

# 141వ మే డే ను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్



కరీంనగర్(విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 27..మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వాల్ పోస్టర్ కరీంనగర్ లోని గంజ్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో గంజ్ లో, బొమ్మకల్ లొని సిమెంట్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో సిమెంట్ గోదాంలో సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ 1886లో పనిగంటలు తగ్గించాలని,పని భద్రత కల్పించాలని బానిసత్వం నుండి విముక్తి చేయాలని జరిగిన వీరోచిత పోరాటంలో బ్రిటిష్ పోలీస్ మూకల తుపాకీ తూటాలకు నేలకొరిగిన కార్మికుల రక్తంలో ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండాఅని వారిని స్మరించుకోవడానికి మే ఒకటవ తేదీన అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో, కంపెనీలొ,కార్ఖానాల్లో,లేబర్ అడ్డాలలో ఎర్ర జెండాలు ఎగిరేసి వారికి జోహార్లు అర్పించి వారిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు.త్యాగాలతో వచ్చిన హక్కులను కాలరాస్తు సంస్కరణల పేరుతో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టివేయాలని చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయడానికి కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని బుచ్చన్న యాదవ్ పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ గంజ్ లో జరిగిన కార్యక్రమంలొ గంజ్ ఐరన్ హమాలి నాయకులు కొట్టే సంపత్, పెంచాల సంపత్, జక్కుల ఆగయ్య, జక్కుల రాములు, కూకట్ల సంపత్, మేకల రాజయ్య, బండారి మల్లికార్జున్

## మే 3 న నీట్ ప్రవేశ పరిక్షకు పకడ్బంది ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ హరిత

అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్: 27.. మే 3 న నిర్వహించే నీట్ ప్రవేశ పరిక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ ద్వారా నిర్వహించే వైద్య విద్యను అబ్యాసించే విద్యార్థులకు జాతీయ,అర్హత ప్రవేశ పరిక్ష నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో పరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా నుండి 316 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరౌతారని తెలిపారు. పరిక్ష మధ్యాహ్నము 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని పరిక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణిత సమయానికి ముందే పరిక్ష కేంద్రానికి చేరుకోవలన్నారు. పరిక్ష కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షను పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

# ఖమ్మన్ని సుందర నగరంగా తీర్చి దిద్దాలి

## కలెక్టర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, ఏప్రిల్ 27.( విజన్ ఆంధ్ర ): సౌకర్యవంతమైన రోడ్లులు, ప్రజలకు మెరుగైన జీవన వసతులతో పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచే విధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగర కార్పొరేషన్ 16వ డివిజన్ ధ్వంసలాపురంలో ఒక కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసిరోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, సరిపడా తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ తో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖమ్మంకు పలు నేషనల్ హైవేలు అదుబాటులోకి వచ్చాయని, రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, నగరానికి ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని



పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రజల అభ్యర్ధన మేరకు అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నారని వారి అమలు అధికారులుగా వేగవంతం చేస్తామని అన్నారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రులు ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు, అధునికంగా వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకత్వం లో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆనతరం ధ్వసంలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే పై మున్నేరు రైల్వే బ్రిడ్జ్ వద్ద వంతన, ఖమ్మం కు ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాయింట్ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. పనులు వేగ వంతంగా చేపట్టి రహదారులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పోరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# జూలూరుపాడులో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధన సమితి పార్టీ ఏర్పడింది.**
**బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సీనియర్ ఎల్లంకి సత్యనారాయణ**

జూలూరుపాడు ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర ) జూలూరుపాడు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ నివాసం వద్ద బీ ఆర్ ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ మేరకు పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్గు పాలక బదులు ఉద్యమాలను పోసి ఏ తల్లి నిన్ను కన్నదో సా రు ఎస్సిఆర్ అంటూ ఆ మహాకవి పాడిన పాటతో తెలంగాణ పట్ల కెసిఆర్ చేసిన త్యాగాలు ఉద్యమ స్ఫూర్తి ఆయన ఆత్మస్థైర్యాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కే సీ ఆర్ బీ ఆర్ ఎస్ పార్టీని స్థాపించి అన్ని వర్గాలను ఏకం చేశారని పేర్కొన్నారు. అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు ఇప్పటికీ ఎప్పటికి తెలంగాణ రాష్ట్రానికి కే సీ ఆర్ శ్రీ రామ రక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యదళపల్లి వీరభద్రం, మాజీ సొసైటీ డైరెక్టర్ భూక్యా జోహార్ లాల్, గుండెపూడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, బుడిపూడి ప్రభాకర్ ఇల్లంగి తిరుపతి పోతురాజు రామారావు పురస్తపురవు రామకృష్ణ, బండారి వెంకయ్య, బుడిపూడి ప్రతాప్, పోతురాజు కృష్ణ,









ఈసాల వెంకటేష్, ముకేష్ చందు మరియు తదితరులు నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## కలెక్టరేట్ పరిపాలన అధికారి: కిరణ్ కుమార్



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్: 27 ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. వాంకిడి మండలం ఇందాని గ్రామానికి చెందిన బోర్కుటే భారతి తనకు ఒంటరి మహిళ పించను మంజూరి గురించి ధరఖాస్తు. కాగజ్ నగర్ పట్టణం నౌగాం బస్తీకి చెందిన ఇమాంబీ తనకు వితంతువు పించను మంజూరి గురించి దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెడిన కుమ్రం నిర్మల తమకు పూర్వికుల నుండి వచ్చిన భూమిని ఇతరులు ఆక్రమించి సాగు చేస్తున్నందున చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన వైరాగడే లక్ష్మి తన పట్టా భూమిని నిషేదిత జాబితా నుండి తొలగించి రైతు బందు యిప్పించుట కొరకు ధరఖాస్తు. తిర్యాణి మండలం దుగ్గాపూర్ గ్రామానికి చెందిన రంగు కిరణ్ తమ భూమిని కొలతలు చేయుట గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం వావుడం గ్రామానికి చెందిన మడావి రాంబాయి తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. కాగజ్ నగర్ మండలం ఈస్ గాం గ్రామానికి చెందినా పరంజిత్ తనకు సదరశీ సర్టిఫికేట్లు ఇప్పించుట గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణి కార్యక్రమములో అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ అంటే ఇదేనా...సారు..!

**-నగర నడి ఒడ్డున చెత్త ప్రమాదం..**

**- వెంటనే ఉన్నత అధికారులు స్పందించాలి**

హన్మకొండ బ్యూరోచీఫ్ ( విజన్ఆంధ్ర )ఏప్రిల్ 27: హన్మకొండ మహానగరంలో చెత్త కుప్పలు గుట్టలకు దారి తీస్తున్నట్లు తప్పక చెప్పాల్సి వస్తుందని కాలనీవాసులు అంటున్నారు, హన్మకొండ జిల్లాలొ ఎక్కువ జనాభా నిరంతరం రద్దిగా ఉండే టైలర్ స్ట్రీట్ కూడలిలొ చెత్త పెరుకపోతుందని వ్యాపారస్తులు, దుకాణదారులు, కాలనీ ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండ బాటసారులు నడవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని.. అసలే ఎండలు దంచి కొడుతున్న సమయంలో చెత్త నుండి వచ్చే దుర్వాసనకు ముక్కు మూసుకుని వెళుతున్న ఫలితం లేదంటున్నారు, ఒకవైపు తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని నినాదాలు చేస్తుంటే, నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని అధికారుల మాటలు మాటలకె పరిమితం అవుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు, కనీసం



చెత్త వేయడానికి మున్సిపాలిటీ అధికారులు చెత్తకుండీలను ఏర్పాటు చేయలేకపోతున్నారని చెప్పుకోస్తున్నారు, చెత్త వెయ్యకూడని ప్రదేశాలలో వెంటనే మున్సిపాలిటీ అధికారులు చెత్త నిషేధిత ఫ్లెక్సీలు కేటాయించాలని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి అధికారులను ఆదేశించారు

నిర్మల్ జిల్లా , ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్రా ); సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ జల కుమారి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లపై ఉమ్మడి జిల్లా సమీక్షలో ఎమ్మెల్యే ధన్ పాల్

**అర్బన్ నియోజకవర్గ సమస్యల ప్రస్తావన..**




నిజామాబాద్ ఏప్రిల్27( విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై హైదరాబాదులోని హౌసింగ్ కార్పొరేషన్ లో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఉమ్మడి జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా నాగారం తో పాటు కొత్త కలెక్టరేట్ వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరారు. ఇప్పటికే పూర్తయిన ఇల్లు మరమ్మతులకు గురవుతున్నాయని తెలిపారు. గతంలో పలు వస్తువులు చోరీకి గురికాగా వాటిని మరమ్మతులు చేసిన కేటాయించకపోవడంతో మళ్లీ అదే దుస్థితి నెలకు ఉందని చెప్పారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక ఇల్లు కూడా కేటాయించలేదని, అర్హులైన పేదలు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారన్నారు.

10వ తేదీ లోపు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు...

అర్బన్ నియోజకవర్గంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మే 10వ తేదీ లోపు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే నాగారంలోని బేస్మెట్ లెవెల్ లో ఉన్న వాటిని కూడా అతి తొందరలో పూర్తి చేసి అందజేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పిడి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో మరింత పురోగతి సాధించాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్ష**



నిజామాబాద్, ఏప్రిల్ 27 :( విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో మరింత పురోగతి సాధించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిజామాబాద్, కామారెడ్డిలతో కూడిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు సమీక్షలో పాలుపంచుకోగా, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, 2బీఎఖ హౌసింగ్ పథకాల పురోగతి, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం గురించి మంత్రి పొంగులేటి సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలని, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటించాలని, లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా తోడ్పాటును అందిస్తూ క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో పాటు హౌసింగ్ ఎండీ గౌతమ్ ,నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా జీ. ముకుంద రెడ్డి బాధ్యతల స్వీకరన...

హైదరాబాద్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ) : సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా జీ. ముకుంద రెడ్డి నేడు బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుత స్పెషల్ కమిషనర్ గా ఉన్న సిహెచ్ ప్రియాంకను బదిలీ చేయడంతో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా ఉన్న ముకుంద రెడ్డిని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ తో పాటు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా కూడా ముకుంద రెడ్డి బాధ్యతలను స్వీకరించారు .

# ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి

**పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ.**

**36 ఫిర్యాదుల స్వీకరణ.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర): పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ వద్దకు జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారుల విచ్చేసి నేరుగా తమ సమస్యలను తెలియజేశారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ నేరుగా పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినప్పుడు బాధితులలో పోలీసుల పట్ల గౌరవం నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులు అందజేసిన వారిలో భూ ఆక్రమణలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, వివిధ కేసుల పట్ల ఉన్న సమస్యలు బాధితులు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరి సమస్యను క్షుణంగా విశ్లేషించి నిజమైన బాధ్యతనికి న్యాయం చేకూర్చడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన, గంజాయి, గుడుంబా, మదకద్రవ్యాలపై ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా జిల్లా ఎస్పీ చే నిర్వహించబడుతున్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల సమాచారం ఉన్న తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పురోగతిపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రుల సమీక్ష**



హైదరాబాద్, ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూడ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవ ప్రతీక. నిర్మాణ ప్రక్రియలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టవద్దు. ఏ ఒక్క ఫైలు కూడా అధికారుల వద్ద వారం రోజుల కంటే ఎక్కువ సమయం ఉండకూడదు అని స్పష్టం చేశారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే అధికారులను డిప్యుటేషన్‌పై తెచ్చుకొని పనులను పరుగులు పెట్టించాలని సూచించారు. ప్రతి దశలోనూ పనులను 'క్లోజ్లీ మానిటర్' చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని ( బేస్మెంట్ లెవెల్) స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాలు లేదా బ్యాంకుల నుంచి రుణం అందేలా చర్యలు తీసుకోవాలని, దశల వారీగా హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరయ్యే నిధుల ద్వారా రుణం తీర్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎంపీలు గడ్డం నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెద్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు తదితరులు పాల్గొని జిల్లాలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఇళ్ల మంజూరు, పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

## స్వీయ గణనలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ఏప్రిల్27: (విజన్ ఆంధ్ర )జనగణన 2027 లో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్వీయ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం నగరంలోని తన నివాసంలో జనగణన పోర్టల్ ద్వారా సంబంధిత అధికారులు స్వీయ నమోదు వివరాలు, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలని స్వీయ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి అపోహలకు గురికాకుండా ప్రభుత్వ అధికారిక పోర్టల్ లో తమ వివరాలను పొందుపరచాలన్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని, అలాగే ప్రజలు కూడా స్వయంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, తహసిల్దార్ బాలరాజు, టిపిఓ ప్రదీప్ పాల్గొన్నారు.

## జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా పాలనాధికారి

### స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



నిజామాబాద్, ఏప్రిల్ 27 :(విజన్ ఆంధ్ర )జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఆదివారం కలెక్టరేట్ లోని తన క్యాంపు కార్యాలయంలో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ https://se.census.gov.in ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన (ఖఅస్త్రఫ్ఖుశ్రీ ూవశ్రీట-జుఅబఎవతీఫ్ఆశీఅ) విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ , మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 26 నుండి మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి (SEID) జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు మే 11 నుంచి జూన్ 09వ తేదీ మధ్యకాలంలో క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ధృవీకరణ సమయంలో వారు ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం ఉండదని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐ.డి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. అయితే, స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా అధికారులు



నిజామాబాద్, ఏప్రిల్ 27 :( విజన్ ఆంధ్ర) జన గణన ప్రక్రియలో భాగంగా వివిధ శాఖల జిల్లా అధికారులు స్వీయ గణన ప్రక్రియలో పాల్గొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు పాల్గొన్న సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు అధికారులు తమ స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ ఆన్ లైన్ వెబ్ సైట్ https://se.census.gov.in ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జన గణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో స్వీయ గణన గురించి అవగాహన కల్పించాలని, ప్రతి కుటుంబం జన గణనలో స్వీయ నమోదు చేసుకునేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ నెల 26న ప్రారంభం అయిన స్వీయ గణన ప్రక్రియ మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని, గడువు లోపు ప్రజలు స్వీయ నమోదు చేసుకోవాలని సూచించారు.

### 18 ఏళ్లు నిండి బయటకు వచ్చే యువత సమాజంలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆఫ్టర్ కేర్ గొప్పవరం : జిల్లా సంక్షేమ అధికారి మిల్కా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర): చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ల నుండి 18 ఏళ్లు నిండి బయటకు వచ్చే యువత సమాజంలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆఫ్టర్ కేర్' కార్యక్రమం ఒక గొప్ప వరమని ఆదిలాబాద్ జిల్లా సంక్షేమ అధికారి మిల్కా పేర్కొన్నారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనాథ యువత 18 ఏళ్లు నిండిన తర్వాత ఒంటరితనం, అభద్రతా భావానికి గురికాకుండా వారికి సామాజికంగా, మానసిక ధైర్యాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. సొంత ఇల్లు లేని యువతీ యువకులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో సురక్షితమైన నివాస సౌకర్యం కల్పించడంతో పాటు, వారి ఆసక్తిని బట్టి వివిధ రంగాల్లో వృత్తి విద్యా శిక్షణ ఇప్పించి నైపుణ్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం యువత ఉపాధి లేదా స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం రుణ సదుపాయాలు, ఇతర ప్రోత్సాహకాలను అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని, జిల్లాలోని సీసీఐల నుంచి బయటకు వచ్చిన అర్హులైన యువత, సంబంధిత స్వచ్ఛంద సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు ఆదిలాబాద్‌లోని జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్, టీబీ నియంత్రణ అధికారి సుమలత, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్, సైకియాట్రిస్ట్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొని పథకం అమలుపై తమ సూచనలు చేశారు.

### పినపాకలో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు



పినపాక, ఏప్రిల్ 27(విజన్ఆంధ్ర): పినపాక మండలం గొట్టెల్ల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వెళ్తున్న లారీ ఒక ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కరకగూడెం కు చెందిన ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మరో ముగ్గురు వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉండగా, మరో నలుగురు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు జానంపేట, భూపతిరావుపేట గ్రామాలకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

## ఇంధన సరఫరాలో తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయుల సమావేశం**

**జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఫోన్: 08562-246344 ఏర్పాటు**



కడప, ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) జిల్లాలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.జిల్లాలో ఇంధన సరఫరాపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు అయిన IOCL, HPCL, BPCL, నయారా, రిలయన్స్ సంస్థలకు చెందిన పలు రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధనం కొరత ఏర్పడటం జరిగిందన్నారు. ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు ఇంధన సరఫరాలో రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 242 పెట్రోల్ బంకులు ఉండగా, వీటికి వివిధ డిపోల నుంచి ట్యాంకర్ లారీల ద్వారా సరఫరా జరుగుతోందన్నారు. అయితే గ్లోబల్ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో బల్క్ వినియోగదారులు రిటైల్ బంకులపై ఆధారపడటం పెరిగిందన్నారు. దీని వల్ల కొద్దిసమయంలోనే కొన్ని బంకులలో డీజిల్ పూర్తిగా అయిపోవడం, తద్వారా సరఫరా జాప్యం ఏర్పడి ఇతర బంకులపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ వివరించారు.జిల్లాలో ూజాకు చెందిన 95 బంకుల్లో 31 బంకులు, IOCLకు చెందిన 67 బంకుల్లో 17 బంకులు, BPCLకు చెందిన 63 బంకుల్లో 19 బంకులు, జుూూ=/నయారా సంస్థకు చెందిన 14 బంకుల్లో 3 బంకులు, రిలయన్స్‌కు చెందిన 3 బంకుల్లో 1 బంకులో నిల్వలు లేకపోవడం గమనార్హం అన్నారు. మొత్తం 242 బంకుల్లో 71 బంకుల్లో ఇంధన కొరత ఉన్నట్లు అధికారులుగుర్తించారన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ వినియోగానికి 10 శాతం అదనంగా ఇంధన సరఫరా చేయాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి పెట్రోల్ బంక్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, సరఫరా మరియు అమ్మకాలపై నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (ఫోన్: 08562-246344) ఏర్పాటు చేయగా, ప్రతి ఆయిల్ కంపెనీకి ఉప కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి సమన్వయం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఇంధన సరఫరా సమానంగా జరిగేలా తాత్కాలికంగా "రేషనలైజేషన్" విధానం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధానం ప్రకారం మూడు చక్రాల ప్యాసింజర్ ఆటోలకు ఎలాంటి పరిమితి లేకుండా డీజిల్ అందించనుండగా, కార్లు మరియు చిన్న సరుకు వాహనాలకు గరిష్టంగా 30 లీటర్లు, ప్రైవేట్ బస్సులు మరియు సరుకు రవాణా లారీలకు 100 లీటర్లు, వరికోత యంత్రాలకు 80 లీటర్ల వరకు మాత్రమే డీజిల్ ఇవ్వాలని నిర్ణయించారన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అంబులెన్స్‌లు, ప్రజా రవాణా వాహనాలు, నీరు మరియు పాలు ట్యాంకర్లు, గ్యాస్ సిలిండర్ సరఫరా వాహనాలకు నిరంతర ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాల కోసం డీజిల్ సరఫరా తహసీల్దార్ల సిఫార్సు మేరకు అనుమతించ బడుతుందని తెలిపారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, క్యాన్లు, డ్రమ్స్‌లో ఇంధనం నింపడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయకుండా ప్రభుత్వ చర్యలకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.ఇంధన కృత్రిమ కొరత అనేది తాత్కాలిక సమస్య మాత్రమే అని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా సమస్యాత్మకంగా ఇంధన సరఫరా జరగ బోదని తెలిపారు. అందుకుంతగిన అన్ని రకాల భద్రతా చర్యలను పోలీసు యంత్రాంగం చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వదంతులు ఉంటే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రజాలను అనవసరంగా భయాందోళనకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు మరియు వాహనదారులు తదితర వినియోగదారులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారూ

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పనుల పురోగతిపై మంత్రులు- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సమీక్ష




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర) హిమాయత్ నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో జరుతున్న సమీక్షలో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెద్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు, రెవిన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఇతర అధికారులు.


**తెలంగాణ ప్రభుత్వం**
**రెవెన్యూ (భూసేకరణ) శాఖ**
**కలెక్టర్ వారి కార్యాలయం నల్గొండ**
**ఫారం 7**
**(రూఢీ ప్రకటన)**
( చట్టం - 30/2013 లోని సెక్షన్ 19(1) సబ్ రూల్ - (1) రూల్ 25 ప్రకారం)

G1/6059/2025 తేదీ: 16-04-2026
ఫైల్ నెం. సి/ 56/2024 తేదీ: 13-04-2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా మరియు నార్కెట్ పల్లి మండలం నెమ్మాని గ్రామంలో విస్తీర్ణం: ఎ.4.05 1/4 గుంటల పట్టా భూమి ప్రజా ప్రయోజనార్థం ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (U.S.L.I.S) యందలి కుడి ప్రధాన కాలువ యొక్క డి-7 యందు కి.మీ. 0.353 నుండి 4.250 మరియు కి.మీ. 4.315 నుండి కి.మీ.5.400 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం నెమ్మాని గ్రామంలో విస్తీర్ణం ఎ. 4.05 1/4 గు.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారి చేయనైనది.

షెడ్యూల్

గ్రామం: నెమ్మాని మండలం: నార్కెట్ పల్లి జిల్లా: నల్గొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. భూమి స్వభావం ఖుష్కి / తరి /పట్టా ప్రభుత్వ విస్తీర్ణం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ. గుం. | భూమిని కోల్పోయే రైతు పేరుతండ్రి / భర్త పేరు | ప్రదేశము పై ఉన్న చెట్లు /నిర్మాణములో ఉన్న ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 303 పట్టా/ఖుష్కి 0.07 | 0.07 | సూదిరెడ్డి నీరజ భర్త లేట్ రవీందర్ రెడ్డి | -- |
| 2 | 347 పట్టా/ఖుష్కి 0.02 | 0.02 | బాట | -- |
| 3 | 352 పట్టా/ఖుష్కి 0.25 | 0.10 | కోడిమల సత్తయ్య తండ్రి అంజయ్య | 1 బోరు |
| 4 | | 0.10 | కోడిమల కృష్ణయ్య తండ్రి అంజయ్య | 1 బోరు, బావి |
| 5 | | 0.05 | కోడిమల శివ తండ్రి సత్తయ్య | -- |
| 6 | 353 పట్టా/ఖుష్కి 0.14 | 0.14 | కోడిమలు చిరంజీవి తండ్రి మారయ్య | -- |
| 7 | | | కోడిమల జానకి రాములు తండ్రి మారయ్య | -- |
| 8 | 0.6 పట్టా/ఖుష్కి 0.32 | 0.24 | అలుగుబెల్లి పద్మ భర్త వెంకట్ రెడ్డి | -- |
| 9 | | 0.08 | అలుగుబెల్లి శేఖర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | ఫామియిల్ 30, కొబ్బరి మొక్కలు-12 |
| 10 | 8 పట్టా/ఖుష్కి 1.26 | 0.15 | అలుగుబిల్లి రాజేందర్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | -- |
| 11 | | 0.19 | కడియన్ కృష్ణ లాల్ తండ్రి బీర్ సింగ్ | -- |
| 12 | | 0.27 | దైవ ప్రసన్న లక్ష్మి తండ్రి ఇంద్రసేన్ | -- |
| 13 | | 0.05 | సాగి శైలేంద్ర కుమార్ తండ్రి జానకి రాం శర్మ (స్కూల్) | సరస్వతి దేవాలయము-1, టేకు చెట్లు -10,ఎర్ర చందనం-06, బోర్లు -2, పైప్ లైన్ రాతి కడీలు ఫినిషింగ్. |
| 14 | 19 పట్టా/ఖుష్కి 0.00 1/4 | 0.00 1/4 | ఒర్సు యాదయ్య తండ్రి ఇద్దయ్య | -- |
| 15 | 169 పట్టా/ఖుష్కి 0.11 | 0.11 | తీర్పల పుల్లయ్య తండ్రి పెద్ద మల్లయ్య | -- |
| 16 | 168 పట్టా/ఖుష్కి 0.07 | 0.07 | గంటల నవీన్ కుమార్ రెడ్డి తండ్రి సంజీవ రెడ్డి | -- |
| 17 | 306 పట్టా/ఖుష్కి 0.01 | 0.01 | వంగాల వనజ భర్త ఇంద్ర రెడ్డి వి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి ముత్తా రెడ్డి | -- |
| | మొత్తం | ఎ.4.05 1/4 గు.లు | | |

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 నెం.30/2013 లోని సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ముసాయిద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో అభ్యంతరముల స్వీకరణ మరియు తగిన విచారణ తదుపరి సెక్షన్ 19/1 ప్రకారం డిక్లరేషన్ జారిచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.

ప్రతిపాదిత భూ సేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ, యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

Sd/- ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ. విభాగము-2, నల్లగొండ
Sd/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నల్లగొండ
Sd/- జిల్లా కలెక్టర్, నల్లగొండ

DIPR RO NO.130 -LA/PP/ADVT/2026-27 DT/ 27-04-2026

## ప్రజావాణికి 128 ఫిర్యాదులు



నిజామాబాద్, ఏప్రిల్ 27 : (విజన్ ఆంధ్ర )ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 128 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముక్రాకె గ్రామంలో వీడీసీ నిధులు 1 కోటి 30 లక్షల అవినీతి..

**మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి లపై ఆరోపణలు చేసిన నూతన పాలకవర్గం**

**వాటి లెక్కలు చూపలేదని వారి తీరుపై ఆగ్రహం..**



ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలంలో గల ముక్రా కే పంచాయతీలో మాజీ సర్పంచ్ తో పాటు ఆమె భర్త మాజీ ఎంపిటిసి కలిసి పంచాయతీలో వీడీసీ నిధులు 1 కోటి. 30 లక్షలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, వాటికి సంబంధించిన లెక్కలు నేటికీ పూర్తిస్థాయిలో వారు వెల్లడించలేదని, ప్రస్తుత పాలకవర్గంలోని నూతన సర్పంచ్ గాయక్వాడ్ జైపాల్, ఉపసర్పంచ్ పవర్ బాలాజీ, లతోపాటు వార్డు సభ్యులు సంయుక్తంగా ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన ప్రెస్ నోట్‌ను మీడియాకు విడుదల చేశారు. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.

రూ..1 కోటి 30 లక్షల వీడిసి నిధులు మాయం..?

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోనీ ముక్రా (కే)లో గతంలో సర్పంచ్ గా ఉన్న గాడ్గే మీనాక్షి, ఆమె భర్త అదే సమయంలో ఎంపిటిసి గా ఉన్న గాడ్గే సుభాష్ అప్పటి వీడీసీ నిధులలో తనదైన రీతిలో చక్రం తిప్పారని ఆరోపించారు. ఆ సమయంలో వీడీసీ పేరుతో వచ్చిన 1 కోటి 30 లక్షల నగదుకు ఇంతవరకు ఎలాంటి లెక్కలు చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ నిధుల గురించి అప్పట్లో గ్రామస్తులు ప్రశ్నిస్తే సమాధానం దాటవేయడమే కాకుండా, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో బెదిరింపులకు పాల్పడే వారని తెలియజేశారు.

ప్రభుత్వ స్థలంలో స్మశాన వాటిక.. దానికి సొంత పేరు..

ఇది ఇలా ఉంటే గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ముక్రా(కె) సర్పంచ్ గా భార్య గాడ్గే మీనాక్షి, ఎంపిటిసి గా భర్త గాడ్గే సుభాష్ లు ఉండటంతో వారి అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎందుకు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ స్థలంలో పంచాయతీ నిధులతో నిర్మించిన స్మశాన వాటికను మాజీ సర్పంచ్ కుటుంబం తమ సొంత ఆస్తుల వాడుకున్నట్లు తీవ్ర ఆరోపణలు వెలువత్తయని అన్నారు. ఆ స్మశాన వాటిక వారి కుటుంబ సభ్యురాలు అయిన వారి పేరు పెట్టుకోవడమే కాకుండా ఆ స్థలంలో వేరే ఏ గ్రామస్తుల శవాన్ని కాల్చనివ్వకుండా అంత్యక్రియలు జరగనివ్వకుండా, అడ్డుకునేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను తమ సొంత ఆస్తులుగా వాడుకోవటమే కాకుండా మరుగుదొడ్ల స్థలం వాడుకున్నారని సర్పంచ్ మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసిలు భార్యాభర్తలు కావడంతో వీరి అవినీతి అక్రమాలను ప్రశ్నించకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, కులాలను పావులుగా వాడుకున్నారని ప్రస్తుత సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు వెల్లడించారు. గ్రామపంచాయతీలోని ఎస్సీ, బీసీ వర్గాలను రాజకీయంగా వాడుకుంటూ.. ఏవైనా గొడవలు జరిగిన క్రమంలో వారిని ముందుంచి వారి స్వార్థ రాజకీయాలకు బలి చేశారని మండిపడ్డారు. ఎవరైనా వారి మాటను వినకపోతే తమ ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తే, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తదితర అక్రమ కేసులు నమోదు చేయించి వారని తెలిపారు. ఒకరు సర్పంచిగా, మరొకరు ఎంపిటిసి గా ఇలా పెత్తనమంతా తమదే అన్నట్లు ముందుకు సాగడంతో గాడిగే కుటుంబ నియంతృత్వానికి విసిగిపోయిన ప్రజలు గడిచిన సర్పంచ్ ఎన్నికలలో ఏకమై వారికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారు స్పందించి ముక్రా(కే )మాజీ సర్పంచ్, ఎంపీటీసీల హయాంలో జరిగిన నిధులు దుర్వినియోగం, ప్రభుత్వ స్థలాల కబ్జా, ప్రజలపై పెట్టిన అక్రమ కేసులపై సమగ్ర విచారణ జరిపించి,ఇందుకు కారకులైన వారినుంచి నిధులను రికవరీ చేసే గ్రామాభివృద్ధికి సహకరించడంతోపాటు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ధ్రువపత్రాల కోసం ముప్పు తిప్పలు

## తాహసీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది ఇష్టారాజ్యం

## కలెక్టర్ ఆదేశించిన పట్టించుకోని వైనం




నిజామాబాద్ ఏప్రిల్27 ( విజన్ ఆంధ్ర ): ఆదాయ, కుల పత్రాల కోసం బాధితులకు ముప్పు తిప్పలు తప్పడం లేదు. రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాధితులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిజామాబాద్ నార్త్, సౌత్ తహసిల్దార్ కార్యాలయంలో ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం బాధితులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిజామాబాద్ రూరల్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పలుకు సూచనలు చేశారు. ఆదాయ, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అత్యవసరంగా ధ్రువపత్రాలను మంజూరు చేసి వారికి చేయూతనందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కానీ ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని నార్త్, సౌత్ తహసిల్దార్ కార్యాలయాలలో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా తయారయ్యాయి. కుల ధ్రువీకరణ పత్రం కోసం నెల రోజులుగా బాధితులు చక్కర్లు కొడుతున్న సిబ్బంది బాధితుల గోడు పట్టించుకోవడం లేదు. మీరు దరఖాస్తు చేసుకున్న అడ్రస్ మా పరిధి కాదంటూ కార్యాలయాల చుట్టూ రోజులపాటు తరబడి తిప్పించుకుంటున్నారు. నార్త్ తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తాహసీల్దార్ గా విధులు నిర్వర్తించిన విజయ్ రిలీవ్ కావడంతో ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీగా ఉంది. కొత్త ఎమ్మార్వో వచ్చేవరకు సర్టిఫికెట్లు జారీ చేసేది లేదని కార్యాలయం సిబ్బంది కరాకండిగా చెప్పడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆదాయ ధృవపత్రం తప్పనిసరి. ఆ పత్రం కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకొని నెల రోజులు గడుస్తున్న పట్టించుకోవడంలేదని బాధితులు వాపోతున్నారు. దీంతో తమకు కళ్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రెవెన్యూ కార్యాలయం సిబ్బంది నిర్లక్ష్యంతో ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్త్ తాహ సిల్దార్ కార్యాలయంలో కొత్తగా వచ్చే ఎమ్మార్వో కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని బాధితులు అంటున్నారు. ఇదిలా ఉండగా పై రవి కార్లకు మాత్రం దరఖాస్తు చేసుకున్న గంటల వ్యవధిలోని ధ్రువపత్రాలు అందుతున్నాయనశీటే సిబ్బంది చేతివటం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అదే సామాన్యులకు మాత్రం ముప్పు తిప్పలు పెడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి గాడి తప్పుతున్న సౌత్, నార్త్ తాహసిల్దార్ కార్యాలయాలను దారిలో పెట్టాలని, బాధితులకు ఇబ్బందులు కలగకుండా ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

**అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు**

**ఆభరణాలు సమర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..**

**కన్నులపండుగగా శోభాయాత్ర...**



నిజామాబాద్ ఏప్రిల్27:( విజన్ ఆంధ్ర ) వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని ఆదివారం కిషన్ గంజ్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. అంతకుముందు అమ్మవారికి ఆభరణాలు సమర్పించారు.

వైభవంగా శోభాయాత్ర...

నగరంలోని పెద్ద బజారులో గల నగరేశ్వర దేవాలయం వద్ద ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. శివాజీ నగర్ పెద్ద బజార్ గాంధీచౌక్ మీదుగా కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఒగ్గు కళాకారులు, పులి వేషాలు, బోనాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు ఆధ్యాంతం కన్నుల పండుగ కొనసాగింది.

ఘనంగా డోలారోహణ...

నగరంలోని కిషన్ గంజ్ వాసవి మాత ఆలయంలో అమ్మవారి నామకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా వాసవి మాతకు నామకరణం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాల్తే రవి కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి మామిడి శేఖర్, పట్టణ సంఘం అధ్యక్షుడు ధనపాల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్నీ అడ్డుకున్న అధికారులు



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్రా); నిర్మల్ గ్రామీణ మండలం ఎల్లపల్లి గ్రామంలో జరగాల్సిన ఒక బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం అందుకున్న అధికారులు వెంటనే స్పందించి, సమయానికి చేరుకొని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాల్య వివాహ నిరోధక చట్టం–2006' ప్రకారం18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకి వివాహం చేయడం నేరం అని వివరించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం వారి విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. బాల్య వివాహాన్ని అడ్డుకున్న వారిలో జిల్లా బాలల సంరక్షణ అధికారిణి దేవి, మురళి, సూపర్వైజర్ మంగళ, సమన్వయకర్తలు నల్ల గంగాధర్, సుప్రియ, శ్రీదేవి, పద్మావతి, తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## 225 అర్జీల రాక



రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర): సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 225 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. చేనేత జౌళి శాఖ, సీ సెక్షన్ సూపరింటెండెంట్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ, ఈడీఎం, నీటి పారుదల శాఖ, ఎంపీడీఓ ఇల్లంతకుంట, తహసీల్దార్ ఆఫీస్ గంభీరావుపేట, తహసీల్దార్ ఆఫీస్ వీర్నపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ సెక్షన్ సూపరింటెండెంట్, డీఆర్డీఓ, ఎంపీడీఓ చందుర్తి, ఎంపీడీఓ వేములవాడ రూరల్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, తహసీల్దార్ ఆఫీస్ బోయినపల్లి, ఎస్పీ కార్యాలయం, తహసీల్దార్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేటకు 2 చొప్పున, తహసీల్దార్ ఆఫీస్ చందుర్తి, రుద్రంగి, సిరిసిల్ల, ఎస్డీసీకి 3 చొప్పున, ఎంపీడీఓ తంగళ్లపల్లి, తహసీల్దార్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడకు 4, జిల్లా సంక్షేమ శాఖ, సెస్ ఎండీ, ఎంపీడీఓ గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటకు 5, తహసీల్దార్ ఆఫీస్ ఇల్లంతకుంటకు 6, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడ రూరల్, విద్యా శాఖ, ఉపాధి కల్పన శాఖకు 7 చొప్పున, ఎంపీడీఓ వేములవాడ కు 8, గృహ నిర్మాణ శాఖ, తహసీల్దార్ ఆఫీస్ కోనరావుపేటకు 9, ఆర్డీఓ వేములవాడ, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం 10, తహసీల్దార్ ఆఫీస్ తంగళ్లపల్లికి 12, ఆర్డీఓ సిరిసిల్లకు 19, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 35కు చొప్పున రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తేమ శాతం తగ్గగానే చెత్తచెదారం తీసిన వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించండి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి27 ఏప్రిల్ : సిద్దిపేట జిల్లాలో రైతులందరూవరి ధాన్యం తేమశాతం రాగానే తప్పనిసరిగా తాలు తీసాకే కేంద్రాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతులకు సూచించారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు, రాఘవపూర్ మరియునారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ... జిల్లాలో 419 ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు టెంట్, కుండలో తాగునీరు, తాలు తీసే యంత్రాలు, వేయింగ్ మిషన్స్, టార్పాలిన్ కవర్లు, సుతిల్ దారాలు, గన్ని బ్యాగులు ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. తేమ శాతం వచ్చే వరకు రైతులు వ్యవసాయ క్షేత్రాల వద్దనే అరబెట్టు కోవాలని, తప్పనిసరిగా తాలు తీసిన వరి ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఇట్టి విషయాన్ని గమనించాలని తెలిపారు. అక్కడక్కడ కొన్ని కేంద్రాల్లో తాలు తియ్యకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వస్తున్న సమాచారం అవస్థావం అని తెలిపారు. తాలు తీసాకే ధాన్యానికి గ్రేడ్ ఇవ్వాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కేంద్రానికి కేటాయించిన మిల్లులలో ధాన్యం దిగుమతి లో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అకాల వర్షాలు పడే ఆస్కారం ఉందని రాత్రి వేళల్లో ధాన్యంపైన టర్పాలిన్ కవర్లు తప్పనిసరిగా కప్పి ఉంచాలని రైతులకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సెంటర్ సిబ్బంది ధాన్యం కొనుగోలు అయ్యేంత వరకు సెంటర్ లోనే ఉండాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ఆరుగురు మహిళలకు

## కుట్టు మిషన్ల పంపిణీ




రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర): జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అందజేసిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని.. ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ అప్పుడు పరిశీలించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు? శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వారిలో నిరుపేదలకు కుట్టు మిషన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రామిడి లక్ష్మి, బత్తిని అశ్విని, పోతూరి లావణ్య, దొరగళ్ల ప్రేమలత, పోతూరి నిర్మల, మంద సుమలతకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కుట్టు మిషన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించిన శిక్షణలో మెలకువలు వినియోగిస్తూ.. యూనిఫాంలు, ఇతర డ్రెస్సులు, ఆధునిక డిజైన్లతో డ్రెస్సులు కుట్టాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## చార్ధామ్ యాత్రకు వెళ్లేవారు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27,( విజన్ ఆంధ్ర ): 27-4-26రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత రాజన్న సిరిసిల్ల కలెక్టర్ ఆదేశాల మేరకు చారధమ యాత్రకు వెళ్లేయాత్రికులకు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజితఈసందర్భంగాతెలియజేసినారు. ఉత్తరాకాండ రాష్ట్రం పర్వత ప్రాంతాలు అవుటచేత విపరీతమైన చలి, ఆక్సిజన్ అందక పోవడం చేత శ్వాసక్రియలు ఇబ్బంది, విపరీతమైన గాలి , వర్షాలు అధికంగా ఉండటం చేత అనారోగ్యానికి గురి అవుతారని ముందు జాగ్రత్తలో భాగంగా శ్వాసక్రియ గాలి పీల్చడం వదలడం కనీసం 5-10 నిమిషాలు వ్యాయామం చేయాలని, నడక లాంటి30 నిమిషాల వ్యాయామం చేయాలని, రెండు లీటర్ల త్రాగు నీటిని సేకరించాలని, 60 సంవత్సరాలు పైబడిన వారు దీర్ఘకాల వ్యాధులతో బిపి షుగర్ గుండె సంబంధిత వ్యాధుల బాధపడుతున్న వారు డాక్టర్ చెకప్ లు చేయించుకొని, డాక్టర్ సలహా మేరకే చార్ధామ్ యాత్రకు వెళ్లాల్సిందిగా తెలియజేసినారు.

# రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలందించేందుకు డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు అందుబాటులో : ఎస్ఈ వెల్లడి



రాజన్న సిరిసిల్లా జిల్లా,ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర): రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను అందు బాటులో ఉంచినట్లు రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణుమాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డిపార్ట్మెంట్ వాహనాలు 7 ఏర్పాటు చేశామని ,ఇందులో ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తద్వారా ప్రతి వాహనంను మానిటర్ చేస్తూ త్వరిత గతిన రైతులకు అసౌకర్యం కలగకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి డివిజన్ , సబ్ డివిజన్ పరిధిలో డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు అందుబాటులో ఉంచామని ట్రాన్స్ఫార్మర్ ఒక వేళా కాలిపోయిన వెంటనే సంబంధిత అధికారికి తెలియజేస్తే డిపార్టుమెంట్ వాహనం ద్వారానే తరలింపు 100% చేపడుతున్నామని వివరించారు . వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత ప్రాధాన్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వెంటనే సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక డిపార్ట్మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న సందర్భాల్లో ఆలస్యం లేకుండా వెంటనే మరమ్మత్తులు చేయడం లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం కోసం ఈ వాహనాలు ఎంతగానో దోహద పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు ఇది ఎంతోగానో ఉపయోగకరమని వివరించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ సమస్య తలెత్తిన వెంటనే ఈ వాహనాల ద్వారా స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు సమయానికి అందచేస్తున్నామని తద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

# చర్లలో 'చమురు' కష్టాలు

**ఇసుక రీచ్‌ల జోరు**
**సామాన్యుడికి ఇంధన బేజారు**
**ధరలు పెరిగే అవకాశం ఉందంటు సైడ్ టాక్**

చర్ల, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): సరిహద్దు మండలమైన చర్లలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. నిత్యం వందలాది ఇసుక వాహనాల రాకపోకలు, యంత్రాల వినియోగంతో బంకులు గంటల్లోనే ఖాళీ అవుతున్నాయి, ఫలితంగా స్థానిక వాహనదారులు, సామాన్య ప్రజలు చమురు దొరకక అల్లాడిపోతున్నారు.

ఇసుక క్వారీల విపరీత వినియోగం : చర్ల మండలంలోని ఇసుక రీచ్‌ల వల్ల వందలాది భారీ టిప్పర్లు, ట్రాక్టర్లు నిరంతరం తిరుగుతున్నాయి, ఒక్కో వాహనం వందల లీటర్ల డీజిల్‌ను వినియోగిస్తుండటంతో, కంపెనీల నుంచి వచ్చే స్టాక్ క్షణాల్లో నిండుకుంటోంది. కొన్ని బంకులలో ,డ్రమ్ముల దందా నిర్వహిస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా బంకుల నుండి నేరుగా డ్రమ్ముల్లో డీజిల్‌ను క్వారీలకు తరలిస్తున్నారు, దీనివల్ల సామాన్య వాహనదారులకు ఇంధనం అందకుండా పోతోంది, కొన్ని సందర్భాలలో రవాణా ఆటంకాలు కలుగుతున్నాయి, జిల్లా కేంద్రానికి దూరంగా అటవీ ప్రాంతం గుండా రహదారి మార్గం సరిగా లేక ట్యాంకర్లు రావాల్సి ఉండటంతో సరఫరాలో చిన్న అంతరాయం కలిగినా మండలంలో 'డ్రై' బోర్డులు దర్శనమిస్తున్నాయి. కృత్రిమ కొరత , సరిహద్దు ప్రభావం తో



ధరల పెరుగుదల సాకుతో కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తుండగా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు వాహనాలు కూడా ఇక్కడే ఇంధనం నింపుకోవడం స్థానిక స్టాక్‌పై అదనపు భారాన్ని పెంచుతోంది, అదే కాక రైతులు కూడా డీజిల్ లేక పంటలకు నీరు పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏది ? : పెట్రోల్ బంకుల్లో స్టాక్ వివరాలు, నాణ్యతను పర్యవేక్షించాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖ (సివిల్ సప్లయర్స్) మరియు రెవెన్యూ అధికారులదే.మండల స్థాయి తహశీల్దార్, ఆర్ఐ బంకులను తనిఖీ చేసే అధికారం కలిగి ఉంటారు,లీగల్ మెట్రాలజీ విభాగం కొలతల్లో మోసాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు

ఫిర్యాదు చేయండి ఇలా : ఇంధన కొరత లేదా బ్లాక్ మార్కెట్ కనిపిస్తే తహశీల్దార్ కార్యాలయంలో లేదా సివిల్ సప్లై టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఫిర్యాదు చేయవచ్చు, నిబంధనల ప్రకారం ప్రతి బంక్ బయట ఎంత



స్టాక్ అందుబాటులో ఉందో 'స్టాక్ బోర్డు' పై ప్రదర్శించాలి. అలా లేని పక్షంలో అది నిబంధనల ఉల్లంఘనే అవుతుంది దీనిపై కూడా అధికారుల సూచన అడగవచ్చు, ప్రభుత్వానికి సూచనలు

స్థానిక కోటా ప్రకారం బంకులకు వచ్చే స్టాక్‌లో కొంత శాతాన్ని కేవలం స్థానిక వాహనదారులకు, ద్విచక్ర వాహనాలకు మాత్రమే కేటాయించేలా నిబంధనలు విధించాలి.

డ్రమ్ముల ద్వారా డీజిల్ పెట్రోల్ నిషేధం : క్వారీ యంత్రాల కోసం డ్రమ్ములలో ఇంధనాన్ని తరలించడాన్ని కఠినంగా నిషేధించాలి, అదనపు నిల్వలు చేసే ఇసుక రీచ్‌ల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆయిల్ కంపెనీలపై ఒత్తిడి తెచ్చి అదనపు లోడ్లు తెప్పించాలి, ,కృత్రిమ కొరత సృష్టించే బంకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి , సాధారణ వాహనదారులకు ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు
### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ( రెవిన్యూ ) అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో పాటు అదనపు కలెక్టర్ నర్సింగరావు( స్థానిక సంస్థలు), ఆర్డీఓ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా క్రీడా, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మే 18 నుంచి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యార్థులు, యువతను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా స్థాయిలో మే 1వ తేదీన మహబూబ్ నగర్ లో నిర్వహించే జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. అలాగే ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే యంగ్ ఇండియా స్పోర్ట్స్ సమ్మిట్ కు సంబంధించిన కరపత్రాలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, ఇతర అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్లను ఎదుర్కొంటేనే సరికొత్త జీవితం : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): ప్రతి మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందులోనూ బాల్య దశలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొని సరికొత్త జీవితాన్ని ఆవిష్కరించుకున్న యువత మార్గదర్శకులుగా నిలుస్తారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంను సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులతో కలిసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ బాల్యవివాహాలను, బాల కార్మిక వ్యవస్థను ఎదుర్కొని విద్యార్థులు సాగించిన ఈ అద్భుత ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా చేయడానికి బాగా చదివిస్తుంటారని, వారిలో కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్న ప్రస్తుత సమాజంలో చిన్నతనంలోనే ఎంతో క్షోభను అనుభవించిన ఈ పిల్లలు చదువులో రాణించి తమ భావి జీవితాన్ని గొప్పగా మలుచుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాల వైపు పరుగులు తీస్తున్న ఈ విద్యార్థుల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొంతమంది నర్సులు, పోలీసు, తదితర ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లడం గర్వకారణమన్నారు. 40 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఇటీవలే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగిందని, భవిష్యత్తులో తప్పకుండా అది సాకారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు కూడా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే సామాజిక బాధ్యతగా తమ చుట్టుపక్కల నిరాదరణకు గురైన పిల్లలను చేరదీసి వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తమ వంతుగా సహకరించాలని కోరారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బాల్య వివాహాల ప్రతిపాదన నుంచి విముక్తులై ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ముందుకెళ్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. చదువుతోనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, ముఖ్యంగా అమ్మాయిల స్వతంత్ర జీవనానికి, సాధికారత సాధించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మిషన్ వాత్సల్య పథకంలో విద్యనభ్యసించిన యువతకు ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు సామాజిక రుగ్మతల కారణంగా తాము ఎదుర్కొన్న అనుభవాలను, తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డిడబ్ల్యుఓ సునంద, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భరోసా బ్యానర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు




గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, బాలల సంక్షేమం, యువత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భరోసా ఆధ్వర్యంలో 6 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు భరోసా బ్యానర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాలల రక్షణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి వర్గానికి ఈ సందేశం చేరేలా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల డిఎస్పీ వై. మొగిలయ్య, భరోసా ఎస్సైతారక, కోఆర్డినేటర్ శివాని , సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలియం ఉత్పత్తుల కొరత నివారించేందుకు చర్యలు
### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): పెట్రోల్, డీజిల్ వంటి పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేకుండా సరఫరా చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాస్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సభ్యులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాలతో అదనపు కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంతకుముందు పెట్రోల్ బంకుల డీలర్లకు ఆయిల్ కంపెనీలు క్రెడిట్ ప్రాతిపదికన పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసేవారని ప్రస్తుతం ముందే డబ్బులు కట్టాల్సిన పరిస్థితులు రావడంతో కొంత సమస్య ఉత్పన్నమైందన్నారు. మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని పెట్రోల్ బంకుల్లో స్టాక్ లేనందున కర్నూలు, సమీప ప్రాంతాల ప్రజలు పెట్రోల్, డీజిల్ కోసం జోగులాంబ గద్వాల జిల్లాకు వస్తుండడంతో కొరత ఏర్పడిందన్నారు. వ్యవసాయంలో హార్వెస్టర్, ట్రాక్టర్స్, ఆక్వా కల్చర్, తదితర రంగాలకు పెట్రోలియం ఉత్పత్తుల కొరత కారణంగా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. డబ్బాలు, బాటిల్స్ తీసుకుని వచ్చే వారికి పెట్రోల్, డీజిల్ పోయరాదని ఆదేశించారు. పెట్రోల్ బంకులు డైలీ రిపోర్టు ఆధారంగా ఇంధనం కొరకు బుక్ చేసిన వెంటనే కంపెనీలు సకాలంలో సరఫరా చేసేలా పౌర సరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, కమిటీ సభ్యులు వీరప్ప, సునంద, సుషిత, పెట్రోల్ బంకుల డీలర్లు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల స్వీయ గణనకు సహకరించండి
### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) :జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు జిల్లా ప్రధాన జనగణన అధికారి లక్ష్మీనారా యణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు(స్థానిక సంస్థలు)తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జన గణనలో భాగంగా ప్రభుత్వం మొట్టమొదట స్వీయ గణనను నిర్ణయించిందన్నారు. ఎన్యుమరేటర్ల అవసరం లేకుండానే ప్రజలే తమ వివరాలను సొంతంగా సంబంధిత వెబ్ సైట్ లొ నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్‌ఎల్‌ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలనీ వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తర్వాత తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్



చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్‌ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్‌ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు స్వీయ గణనలో భాగస్వాములై జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలోనే ముందుండేలా సహకరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అందరు తహసిల్దారులు, ఎంపిడిఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు అందరూ స్వీయ జనగణనలో భాగస్వాములు కావాలన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సిపిఓ పాపయ్య, సెన్సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించడశీ జరిగింది. అనంతరం పిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి - 06, గొడవలకు సంబంధించి -02, డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం కు సంబంధించి -02, భార్యాభర్తల గొడవలకు సంబంధించి - 02, ఇతర అంశాలకు సంబంధించి -01 ఫిర్యాదులు రావడం జరిగింది. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో,(ఏప్రిల్ 27)సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జర్నలిస్ట్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి , ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## చట్టబద్ధ దత్తతతో ఎలాంటి ఇబ్బందులు ఉండవు
### అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ

గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): సమాజంలో కొంతమంది శిశువులను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలతో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని, చట్టబద్ధ దత్తతతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పిల్లల భద్రత, సంరక్షణ, దత్తత సేవలపై అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అడాప్షన్ హెల్ప్ డెస్కను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అనాథ, నిరాధార , సంరక్షణ అవసరమున్న పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడంలో సమాజం భాగస్వామ్యం కావాలన్నారు. అడాప్షన్ హెల్ప్ డెస్క్ ద్వారా దత్తతకు సంబంధించిన పూర్తి సమాచారం, అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం గురించి ప్రజలకు మార్గదర్శకత్వం ఇవ్వబడుతుందన్నారు. దత్తత కోరుకునే దంపతులు లేదా వ్యక్తులు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ www.missionvatsalya.gov.in లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సరైన ప్రక్రియను అనుసరించడం ద్వారా పారదర్శకంగా, వేగవంతంగా దత్తత సేవలు పొందవచ్చని



తెలిపారు. దత్తత ప్రక్రియ పూర్తయిన తరువాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలను దత్తతకు అప్పగించడం, చట్టబద్ధమైన దత్తత సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం గద్వాలలోని బాల రక్ష భవన్ లో సంప్రదించాలని సూచించారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా పిల్లల భద్రత, సంక్షేమం, దత్తత సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయబడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వెబ్సైట్ లో ఎలా దరఖాస్తు చేసుకోవాలో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు . అనంతరం అడాప్షన్ నిబంధనలపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ముషాహిదా బేగం, డీఈవో విజయలక్ష్మి, ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, మిషన్ భగీరథ ఈఈ (ఇంట్రా) శ్రీధర్‌రెడ్డి, సీడీపీవో దీప్తి, డీసీపీవో నరసింహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ద్వార సంతకాల ప్రతులు చేరవేత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర ) : గోమాత ఆరాధన ఉద్యమ ఆహ్వానం కార్యక్రమం లో భాగంగా సోమవారం గో సంరక్షణ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాఫాతుళ్ళ హుసేన్ కు సంతకాల సేకరణ ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా గో సంరక్షణ ప్రభారి వేముల హరిప్రసాద్ మాట్లాడుతూ గోమాత ను జాతీయజంతువుగా ప్రకటించాలని, గో సేవ మంత్రుత్వ శాఖను ఏర్పాటు చేయాలని,గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మంచిర్యాలలో చేపట్టిన సంతకాల పత్రులను తహిసిల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, దేశ ప్రధానమంత్రి,అలాగే రాష్ట్రపతికి పత్రులను చేరవేయాలని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణ కంటి రవీందర్, రామగిరి శ్రీనివాస్, నాగారపు సంతోష్, గంప చంద్రశేఖర్, శ్రీపతి సదయ్య, రావుల సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల కృష్ణమోహన్ దర్శకత్వంలో సందేశాత్మక "ప్రేమంటే ఇదేనా?" నాటిక ప్రదర్శన





హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళవిశ్వనాథ్ ): కళ కళ కోసం కాదు ప్రజల కోసం అని తెలియజేస్తూ ఎన్నో నాటికలను, నాటకాలను ప్రదర్శిస్తూ ప్రజలలో మంచి మార్పును, తమ ప్రదర్శనల ద్వారా సందేశాన్ని, చైతన్యాన్ని అందిస్తున్న "రవి అండ్ రవి ఆర్ట్స్" అసోసియేషన్ విశేషంగా, జనాన్ని రంజింపజేస్తూ ముందుకు సాగుతోంది. తమ కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చలనచిత్ర టి.వి. నాటక రంగ సంస్థ సౌజన్యంతో ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ "రవి అండ్ రవి ఆర్ట్స్" అసోసియేషన్, హైదరాబాద్ కార్యదర్శి ప్రముఖ రచయిత , నటుడు, దర్శకుడు "రక్తకన్నీరు నాగభూషణం", "బళ్ళారి రాఘవ" బిరుదుల గ్రహీత సుప్రసిద్ధ నటుడు మాడుగుల కృష్ణమోహన్ దర్శకత్వ నిర్వహణలో, శ్రీ రామానుజాచారి కళ్యాణ మండపం నెహ్రూనగర్, మల్లాపూర్, హైదరాబాద్ వేదికగా ప్రదర్శించిన సరికొత్త సందేశాత్మక నాటిక "ప్రేమంటే ఇదేనా?"

మొదటి ప్రదర్శన కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. శనివారంనారు మాడుగుల కృష్ణమోహన్ దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ "ప్రేమంటే ఇదేనా?" నాటిక కథా సారాంశంలో పాత్రలు మోహన్, రాధ ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకుంటారు, ఆనందంగా జీవనం గడుపుతూ ఉంటారు. వారిది కులాంతర వివాహము, రాధా, మోహన్ ప్రేమకి గుర్తుగా వారికి గారాల పట్టిగా ఒక కూతురు పుడుతుంది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు బంధువులు అందరికీ చెప్తారు. ఒక ఫంక్షన్ ఏర్పాటు చేసి బంధువుల్ని అందరినీ పిలిచి ఫంక్షన్ గ్రాండ్ గా చేసి అందరి ఆశీర్వాదం తీసుకుం టారు. మరుసటి రోజున రాధ తల్లిదండ్రులు మోహన్ తమను అన్యాయం చేసి కులాంతర వివాహం చేసుకున్నం దుకు తమకి అన్యాయం చేసాడని మోహన్ ని దూషించి మా కూతురు లేకపోతే నీ బతుకేంటి అని అవమాన పరుస్తారు, ఎంతో ఓర్పు సహనం వహించిన తరువాత మోహన్ కొంతసేపటికి వారిపై తిరుగుబాటు చేస్తాడు. ఇది చూసిన రాధా తన తండ్రిపై తన భర్త మోహన్ చెయ్యి ఎత్తుతున్నాడని, కించ పరిచాడని, అవమాన పరి చాడని చూసి మనస్థాపం చెంది సహించలేక కూతుర్ని తీసుకుని ఇంటి నుండి వెళ్ళిపోతుంది. బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఎంత చెప్పినా, సముదాయించిన వినకుండా ఒంటరిగానే ఉండిపోతుంది, మోహన్ రాధ ఇద్దరు విడిపోతారు, ప్రేమంటే ఇదేనా, ప్రేమించి పెళ్లి చేసుకున్నది విడిపోవడం కోసమేనా, ప్రేమించడం అంటే ఒంటరిగా జీవించడమేనా అని మోహన్ ఎంతో బాధతో ఒంటరిగా బాధ పడుతూ ఉండిపోతాడు. ఇటీవల కోర్టు ఒక తీర్పు ఇచ్చింది "భార్యాభర్తలు విడిపోతే భార్య వేరే కాపురం పెట్టుకోవచ్చు అలాగే భర్త కూడా వేరే కాపురం పెట్టుకోవచ్చు అనే తీర్పుని కథగా తీసుకొని ఈ గొప్ప సందేశాత్మక నాటిక "ప్రేమంటే ఇదేనా?" కథ, రచన, దర్శకత్వం వహించి ప్రధాన పాత్రలలో ప్రముఖ రంగస్థల టీ.వి. సిని సహజ నటుడు మాడుగుల కృష్ణమోహన్ అద్భుతంగా నటించి అందరి అభిమానాన్ని, ప్రశంసలను అందుకున్నారు. ఇతర పాత్రలలో నటచంద్రకళ, సహజ నటి, చలాకి తార బిరుదుల గ్రహీత జి. మనుప్రియ, రంగస్థల టీ.వి. సిని నటుడు ఐరేని రమేష్ గౌడ్, రంగస్థల నటుడు శ్రీ రామాయణం సత్యనారాయణ, సహజ నటుడు గోవింద్ సత్యనారాయణ నటించి అలరించారు. నాటికను తిలకించడానికి, ఆస్వాదించడానికి విచ్చేసిన అతిథులు, ప్రముఖుల శుభాభినందనలు, సత్కారాలను మాడుగుల బృందం అందుకున్నారు.

## పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు భారీ షాక్ ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం

కడప, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలోని అనేక పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమయింది. ఇక నుంచి పెట్రోల్ బంక్ యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించే పెట్రోల్ బంక్ నిర్వాహకులకు భారీ జరిమానావిధించేందుకు సిద్ధమవుతుంది. పెట్రోల్ బంక్ యాజమాన్యం పద్ధతి మార్చుకోకపోతే పెట్రోల్ బంక్ ను సీజ్ చేసేందుకు వెనకాడబోమని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తుంది యుద్ధం బూచిగా చూపిస్తూ పెట్రోల్, డీజిల్ కొరతను పెట్రోల్ బంకుల నిర్వహకులు సృష్టిస్తున్నారనీ పెట్రోల్ , డీజిల్ ను బ్లాక్ మార్కెట్లో విక్రయించుకొని పెద్ద ఎత్తున సొమ్ము చేసుకునేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారనీ అంతేకాకుండా ఇటీవల ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు ముగిశాయి కనుక దీంతో ధరలు కూడా పెరుగుతాయని వార్తలు షికారు చేయడంతో పెట్రోల్ బంకుల యాజమాన్యాలు ప్రజలనుండి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయనీ వీటన్నిటికీ ఏపీ ప్రభుత్వం చెక్ పెట్టేందుకు కఠిన చర్యలకు సిద్ధమవుతుందనీ తెలిసింది.

## అశోక చైల్డ్ డెవలప్మెంట్ హాస్పిటల్ ను ప్రారంభించిన పిఎసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ పీ.జే.ఆర్.నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ హాస్పిటల్ ను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మీనారాయణ,ప్రవీణ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మరికొన్ని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గద్వాల మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఎంపీ డీకే అరుణ



గద్వాల ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ యార్డులలో ఉన్న మొక్కజొన్న పూర్తి స్థాయిలో కొనుగోలు చేయండని అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మొక్కజొన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వానికి అసలు సోయి లేదు,ముందు చూపు లేదు,అవగాహన లేదని విమర్శించారు.సీఎం సొంత జిల్లాలో ఇటువంటి పరిస్తితి ఉంటే,సీఎం కార్యాలయం ఏం చేస్తుంది,వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ యార్డులలో ఉన్న మొక్కజొన్న పూర్తి స్థాయిలో కొనుగోలు చేయండని అన్నారు.రైతులు పెద్ద ఎత్తున మార్కెట్ కి మొక్కజొన్న తీసుకువచ్చిన, కొనుగోలు చేయడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని మార్క్ఫెడ్ జీఎం తో ఫోన్లు ఎంపీ డీకే అరుణ మాట్లాడారు.వెంటనే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మల్దకల్, గట్టు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఎకరాకు 25 క్వింటాల్ మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారు.మిగిలిన మొక్కజొన్న రైతులను తీసుకువెళ్ళమంటున్నారనీ రైతులు వాపోయారుని తెలిపారు.జిల్లాలో ఏ పంట ఎన్ని ఎకరాలలో రైతులు సాగుచేశారు అనే సమాచారం అధికారుల వద్ద ముందస్తుగా ఉన్న,పంట చేతికి వచ్చే సమయం అని తెలిసి కూడా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించారు. అధికారులు మాత్రం సంచులు, హమాలీలు, ట్రాన్స్పోర్ట్ లారీలు లేవని చెబుతున్నారు.అధికారులకు ముందు చూపు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే. రెడ్డి, బిజెపి నాయకులు కృష్ణం రాజు,అమరవాయి మురళీధర్ రెడ్డి,రజక నరసింహ ,రఘు గౌడ్,బెల్లం నరసింహ ,మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మియాపూర్ జిల్లా పరిషత్ భవన నిర్మాణం పూర్తి చేయాలి



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 27: (విజన్ ఆంధ్ర): మియాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, శేర్లింగంపల్లి మండలంలో అక్రమంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరుతూ ఎ. ఐ. ఎఫ్ .డీ.ఎస్ .గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి డిఇఓ సుసేందర్ రావు కి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన డిఇఓ సుసేందర్ రావు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. మియాపూర్ జడ్పీహెచ్ భవన నిర్మాణ పనులు, అక్రమ ప్రైవేట్ స్కూళ్ల అంశంపై వెనువెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ, "మియాపూర్ జడ్పీ హెచ్ కు 2023లో ₹1.51 కోట్లతో శిలాఫలకం వేసి పాత భవనాన్ని కూల్చివేశారు. కానీ కొత్త భవన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. 1000 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో 24 గదులకు గాను కేవలం 9 గదులతోనే తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన భవనం పూర్తి చేయాలి" అని కోరారు. అలాగే శేర్లింగంపల్లి మండలం, మాదాపూర్ పరిసరాల్లో సుమారు 20 ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్నాయని తెలిపారు. 'నేషనల్', 'గ్లోబల్', 'టెక్నో' అనే ఆకర్షణీయమైన పేర్లతో లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫాం పేరుతో అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎంఈఓ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి ఎస్.ఈశ్వర్, కమిటీ సభ్యులు జెడి గణేష్, దుర్గాప్రసాద్, జాస్మిన్ రాజ్, వివేక్ హర్షా, శ్రీ రామ్, వేదవర్షిత్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక



మల్కాజిగిరి, ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర): మల్కాజ్గిరి నియోజకవర్గంలోని మౌలాలి డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ ఆవిర్భవించి విజయవంతంగా 26 పూర్తి చేసుకున్న సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మౌలాలి చౌరస్తాలో మొహమ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, జేఏసీ వెంకన్న పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పుట్టిన పార్టీ, నేడు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి చిరునా మాగా మారిందన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల కృషితోనే నేడు మనం స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో బతుకు తున్నామని, ఉద్యమకారుల త్యాగాలను పార్టీ ఎన్నటికీ మరువదు, వారికి ఎల్ల ప్పుడూ సముచిత గౌరవం ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాగ్యానంద రావు, ఉషశ్రీ, అమీనుద్దీన్ సత్తయ్య, వంశీ ముదిరాజ్, మారుతిప్రసాద్, బుద్ది నర్సింగ్ రావు, సాదిక్, కిరణ్, జోగు శ్రీనివాస్, శైలేందర్, దుర్గేష్, స్వామి,నవాబ్, గణేష్, సంతోష్ గుప్తా, దినేష్,సాయి, రాందాసు, మదన్, బాలస్వామి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనుష సతీశ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ బండారి అనుష సతీశ్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లు వినోద్, సదానందంలతో మున్సిపల్ డిఈ కార్తీక్ , ఏఈ నితిన్ , కిరణ్ లతో కలిపి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత పది రోజులుగా మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ ఎలక్ట్రిసిటీ అధికారులు పట్టణంలోని 49 వార్డులలో అవసరమైన రిక్వైర్మెంట్లను ఎలక్ట్రిసిటీ విద్యుత్ అధికారులకు ఇవ్వడం జరిగింది.పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.వీధి దీపాల నిర్వహణ లో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో స్ట్రీట్ లైట్ థర్డ్ వైర్లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. విలీన గ్రామపంచాయతీ పరిధిలలో థర్డ్ వైరు నిర్వహణ కొరకు మున్సిపాలిటీ నుండి డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగింది.ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని , వంకర పోల్స్ , డ్యామేజ్డ్ పోల్స్ , మధ్యలో ఉన్న పోల్స్ , లూస్ వైర్లు ,లో వోల్టేజ్ ఉన్న ప్లేస్ లలో అడిషనల్ ట్రాన్స్ఫార్మర్ల గురించి చర్చించి 49 కాలనీలో నుండి వచ్చిన పూర్తి వివరాలను అధికారులకు సమర్పించడం జరిగింది.వీటన్నింటినీ అతి త్వరలో పూర్తి చేయాలని కోరడం జరిగింది.వర్షాకాలం దృష్ట్యా లోతట్టు ప్రాంతాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. మున్సిపల్, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులకు చైర్పర్సన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు సమకూర్చాలి : జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 27 ఏప్రిల్ : సోమవారం సాయంత్రం సమీకృతజిల్లాకార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ గూర్చి ఫాక్, ఏపిఎం, మార్కెటింగ్, తహశీల్దార్లు లతో జిల్లా కలెక్టర్ కె హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 419 కేంద్రాల్లో అన్ని మౌలికవసతుల కల్పించాలని వేసవి కాలం దృష్టా టెంట్, కుండలో తాగునీరు తప్పనిసరిగా ఉండేలనీ ఆదేశించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని తప్పనిసరిగా తాలు తీసాకే గన్నిలలో నింపి రేపటి లోగా లోడ్ చేయించాలనిఅధికారులను ఆదేశించారు. లోడ్ చెయ్యడానికి హమాలీ, లారీలను సరిపడిన్నన్ని అందుబాటులో ఉంచుకోవాలని,కొనుగోలు వేగవంతం చెయ్యాలని తెలిపారు.ధాన్యం రావటానికి సమయం పడుతుందని కొనుగోలు ఆలస్యంగా మొదలు పెట్టకూడదని వెంటనే కేంద్రాన్ని ప్రారంభిస్తే రైతులు ధాన్యం త్వరగా తీసుకువస్తామని సూచించారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను మండల జిల్లా అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షణ చెయ్యాలని సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిసిఓ వరలక్ష్మి, డిఏఓ స్వరూప రాణి, డిఎం మార్కెటింగ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతమైన 'మిమిక్రీ', 'వెంట్రిలాక్విజం' ప్రదర్శించి ప్రశంసలను అందుకున్న 'మిమిక్రీ అశోక్'



హైదరాబాద్ ఏప్రిల్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్ ) : తెలంగాణ ప్రభుత్వం "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాలలో భాగంగాలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి "పాల్కురికి సోమన్న మూల" వేదికపై నిర్వహిస్తున్న "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక ఉత్సవాలలో , 22 వ రోజున నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి, మంత్ర ముగ్ధులను చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో భాగంగా శ్రీ భక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల డాక్టర్. దేవులపల్లి ప్రశాంత్ శిష్య బృందంచే కూచిపూడి నృత్యం, వసంత్ కుమార్ చే మ్యాజిక్, ఇంద్రజాల ప్రదర్శనలు, ముఖ్యంగా నగరానికి చెందిన ప్రసిద్ధ మిమిక్రీ కళాకారుడు, సుమధుర గళ సంపన్నుడు "మిమిక్రీ అశోక్" ఎంతో వైవిద్య భరితంగా, శ్రవణానందకరంగా ప్రముఖుల స్వరాలను ఉత్సాహభరితంగా 'మిమిక్రీ' చేసి అలరించారు. అలాగే తాను బొమ్మతో చేసిన వెంట్రిలాక్విజం ప్రదర్శనతో అశోక్ ఆహుతులను అద్భుతంగా ఆకర్షించారు. ప్రేక్షకుల ప్రశంశలను అందుకున్నారు. అలాగే కరుణాకర్ మైమ్ ప్రదర్శన ఎంతగా ఉత్సాహపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్. ఏనుగు నరసింహారెడ్డి హాజరై కళాకారులను అభినందించి సత్కరించినారు. ఈ ఉత్సవాల కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నరసింహులు , తెలంగాణ సాంస్కృతిక సారథి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, సాంస్కృతిక శాఖ సూపరింటిండెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ , సాంస్కృతిక మండలి సలహాదారులు పల్లె నర్సింహ్మ పాల్గొన్నారు. విద్యానందాచారి వ్యాఖ్యానంతో, జానపద గీతాలతో కార్యక్రమాన్ని రక్తి కట్టించగా, ఔత్సాహిక విభాగంలో జానపద గాయకుడు తెల్లమల్ల రవి పల్లె పాటలు వినిపించారు.

## డిప్యూటీ సీఎం పిఆర్ఓ మధు మృతి పట్ల డబ్ల్యూజేఐ దిగ్భ్రాంతి



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధు సూదన్ మృతి పట్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఒక నిజాయితీ గల పాత్రికేయుడ్ని కోల్పోవడం బాధా కరమని, మధు సూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొంది. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని కోరింది. సంతాపం తెలిపిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్. ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల కోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, గోగుల నారాయణ రావు, కె. ప్రసాద రావు, మోదెపల్లి కిరణ్, పోటు శ్రీనివాస్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్ వున్నారు.

# సొంత పనులకు ప్రభుత్వ వాహనాలా?

## ఏరియా హాస్పిటల్లో ఉన్నతాధికారుల వాహననాల బాగోతం

ములుగు జిల్లాలో 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు కేటాయించిన ప్రభుత్వ వాహనం హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు, మెడికల్ కాలేజీకి పోవడానికి మాత్రమే కానీ ములుగు జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ తన ఇంటి నుండి ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి , ఆసుపత్రి నుండి ఇంటికి తిరగడాన్నీ చూసి ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు . ప్రభుత్వ వాహనాన్ని అద్దెకు తీసుకునే క్రమంలో టెండర్కు పిలిచి తక్కువ ఎవరైతే టెండర్ వేస్తారో వారికే అవకాశం ఇవ్వాలి . అలా కాకుండా తనకు నచ్చిన ప్రైవేటు వాహనాన్ని అద్దెకు తీసుకునీ ప్రభుత్వ నియమ నిబంధనలకు గాలికి వదిలేసి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని దీనిపై విచారణ జరిపించి తగిన చర్య తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ విభాగాలలో ఉన్న ఉద్యోగులను తొలగించి ఆయన ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించుకున్నట్లు సమాచారం. ఇద్దరూ ఈసీజీ టెక్నీషియన్లను, ఒక ప్లంబర్ ను ,ఒక ఎలక్ట్రిషన్ ను ఎలాంటి నోటిఫికేషన్




లేకుండా వారిని విధుల్లోకి తీసుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల వివిధ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం రెండు టన్నుల 600 కిలోలు బరువు గల ఇనుప సామానును ఏ డీ తనకు తెలిసిన వ్యాపారికి కట్టబెట్టడం ఏంటనీ? ఇనుప సామాను ను విక్రయించే క్రమంలో టెండర్ పిలవకుండా అమ్మినారనీ అభియోగం లేకపోలేదు. హాస్పిటల్ కి వచ్చిన రోగులు సైతం మంచినీరు, కరెంటు సప్లై సరిగా లేక నానా అవస్థలు పడుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఆటో బోల్తా పడ్డ వారిని పరామర్శించేందుకు వచ్చిన మంత్రి సీతక్క అక్కడ పనిచేసే సిబ్బంది లేకపోవడం వలన ఆగ్రహానికి గురై కలెక్టర్ కి ఫోన్ చేసి వైద్యుల పనితీరుపై అరా తీయాలని ఆదేశాలు జారీ చేసినారు. అయినా ! వారి పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదనీ అక్కరకు వచ్చే వస్తువులను అనగా పేషంట్ల బెడ్లు, గ్లూకోస్ స్టాండ్లు, ఎక్రే మిషన్లు పాడైపోయినట్లుగా చూపించారని పలువురు చర్చిస్తున్నారు. ఇట్టి సమస్యలపై సమగ్రంగా దర్యాప్తు చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి.

## ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ



ములుగు ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 09, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్ 27, ఉపాధి కల్పన 02, ఇతర శాఖలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# గోమాతకు గౌరవం దక్కాలి

**- ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి**

**- గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి**

శేరిలింగంపల్లి. ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర): హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా. పీఠాధిపతులు, విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్



మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాత ను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ మరియు ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవుల కోసం ప్రభుత్వం పశుగ్రాసాలను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గోహతులకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రభారి పుట్ట వినయ్ గౌడ్, బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కార్డుల ధరఖాస్తుకు గడువును పొడిగించండి

### ఖమ్మం కలెక్టర్ కు డబ్ల్యూజేఐ వినతి

ఖమ్మం, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ): మొదటి విడత అక్రిడేషన్ కార్డుల ధరఖాస్తుకు విధించిన గడువును పొడిగించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ టి.ఎస్ దివాకరను కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను కలిసిన యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో-కన్వీనర్ ఎం.ఏ అన్సార్ పాషా, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు ఈ మేరకు ఒక వినతి పత్రం అందజేశారు. ఈ నెల 25లోగా అందిన ధరఖాస్తులనే మొదటి విడత జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో పరిశీలిస్తామని ఖమ్మం డీపీయార్వో కార్యాలయం ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రకటన 24వ తేదీ సాయంత్రం గడువుకు 24 గంటల ముందు చేశారని, చాలా మంది జర్నలిస్టులకు మీడియా యాజమాన్యాల నుండి ఇంత వరకు ఒరిజనల్ లెటర్స్ అంద లేదని పేర్కొన్నారు. వాటిని హైదారాబాద్ వెళ్ళి తెచ్చుకొనే సమయం కూడా లేక పలువురు జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఇన్ టైంలో ఇవ్వ లేక పోయారని వివరించారు. జర్నలిస్టుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని మొదటి విడత అక్రిడేషన్ కార్డుల ధరఖాస్తుకు విధించిన గడువును కనీసం వారం రోజులకు తగ్గకుండా పొడిగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ దివాకరను యూనియన్ ప్రతినిధులు కోరారు. అనంతరం కలెక్టర్ కు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని అందజేశారు.

# పాత్రికేయుల సమస్యలను మీరైనా పరిష్కరించండి

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**-కొత్త కమీషనర్ కు పాత సమస్యల పత్రం**

శేరిలింగంపల్లి.ఏప్రిల్ 27: (విజన్ ఆంధ్ర ప్రతినిధి శ్రీరంగం విజయకుమార్): జర్నలిస్టుల సమస్యలు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్నాయని, సమస్యలను మీరైనా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన స్పెషల్ కమీషనర్ ముకుందరెడ్డిని కోరారు. స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని సోమవారం ఆయన పలవురు ఫెడరేషన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపి జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పత్రాన్ని అందజేశారు.బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు లేవని, జర్నలిస్టుల సంక్షేమం, చిన్న, మధ్యతరహా పత్రికలు, పిరియాడికల్స్ పట్ల గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, సరైన అడ్వర్టయిజ్మెంట్స్ లేవని, ప్రభుత్వం ఇచ్చిన అడ్వర్టయిజ్మెంట్స్‌కి బిల్స్ ఇవ్వడం లేదని, ఫలితంగా ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడ్డారని మామిడి సోమయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించిన బిల్లులు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వకపోగా, పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని, ఒకవైపు ప్రభుత్వ ప్రకటనలు సరిగా లేక మరోవైపు పెండింగ్ బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ గత రెండేండ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన కమీషనర్



ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో అనేక చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా చాలా ఏళ్లుగా పెండింగ్ లో పెట్టారు. దీని వల్ల చాలామంది పత్రికల నిర్వాహకులైన జర్నలిస్టులు ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ ఎన్ ఐ,పీఆర్ జీఐ అనుమతితో నడుస్తున్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేవు. కనీసం అక్రిడిటేషన్ కార్డులైనా ఇవ్వడం లేదు.కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని కోరుతున్నాం. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. కేబుల్ ఛానల్ లకు అక్రిడిటేషన్లు జారీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. కేబుల్ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా జీవో 252 ను సవరించాలి. ఇకపోతే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. అనేక రాష్ట్రాల్లో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తుండగా మన రాష్ట్రంలో ఏ ఒక్క సీనియర్ జర్నలిస్టుకి పెన్షన్ ఇవ్వడంలే+దని అన్నారు. రెండేళ్ళుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, పాత కార్డులకు ప్రతీ రెండు నెలలకోసారి స్టిక్కర్ వేస్తూ పొడిగిస్తున్నారని, కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీకి జీవో 252 విడుదలై మూడు నెలలైనా ఇంత వరకు కార్డులు ఇవ్వలేదని, పాత కార్డుల గడువు ఇంకో రెండు రోజులే ఉండగా కొత్త కార్డులు ఇంకా ఇవ్వకపోవడం ఆందోళనకరమని మామిడి సోమయ్య పేర్కొన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. అవి కూడా ఇంత వరకు లేవు. కావున సమస్యలను తమరు సానుకూలంగా పరిశీలించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. కమీషనర్ ను కలిసిన వారిలో మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఎం. రవికుమార్, కో-కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవింద్, రవి కుమార్, బ్రహ్మం తదితరులు లిపరిష్కరించాల్సిన సమస్యలు రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి రూ. 100 కోట్లు కేటాయించాలి. చిన్న, మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలి. .రెగ్యులారిటీ ఉన్న చిన్న,మధ్య తరహా దినపత్రికలు, పీరియాడికల్స్ ను ఎంపానల్మెంట్ చేయాలి. చిన్న పత్రికలకు పెద్ద పత్రికలతో సమానంగా ప్రభుత్వ ప్రకటనలు రెగ్యులర్ గా విడుదల చేయాలి. రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలి.

ఆర్ ఎన్ ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న ఎంపానల్మెంట్ లేని పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి. .కేబుల్ టీవీ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి. జీవో 252 ను సవరించాలి. .అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలి.సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి. పదవీ విరమణ పొందిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలి..జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి.

## మున్సిపాలిటీ కమిషనర్ తీరు ఇకనైనా మారాలి

**జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన హనుమాన్ జండాల తొలగింపు చాలా బాధాకరం.**

**భగవంతుని జండాలను పార్టీ జెండాలతో పోల్చి తీసేయడం కమిషనర్ అవివేకమైన చర్య గండ్రకోట కుమార్**

ములుగు ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఇటీవల జరిగిన హిందూ మహా సమ్మేళనం దృష్ట్యా ములుగులో సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి హనుమాన్ జండాలు , కాషాయ తోరణాలు భారీ స్థాయిలో జాతీయ రహదారి మీద 4 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన విషయం మనందరికీ తెలిసినదే అయినప్పటికీ ములుగు మున్సిపాలిటీ కమిషనర్ ఓర్వలేని తనంతో మొత్తం హనుమాన్ జెండాలను తోరణాలను కార్యక్రమం మీద పగ పట్టినట్లు తన సిబ్బందితో మెయిన్ రోడ్డు మీద ఎక్కడ కనిపించకుండా తీయించాడు. ఈ సంఘటనని నిరసిస్తూ నేడు ములుగులో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ములుగు మున్సిపాలిటీ ప్రధాన ద్వారం దగ్గర మున్సిపాలిటీ కమిషనర్ తుగ్లక్ విధానాలకు వ్యతిరేకంగా నేడు ధర్నా చేయడం జరిగింది. హనుమాన్ జండాలు , తోరణాలు ఏ పార్టీకి సంబంధించినవి కావని, అవి ధర్మబద్ధమైనవని కమిషనర్ గుర్తు ఎరగాలని, అవి తొలగించడానికి ఏ పార్టీల జెండాలో కావనే విషయం అవగతం చేసుకోవాలని, అలాగే హిందువుల మనోభావాలతోటి ఆడుకోవద్దని గండ్రకోట కుమార్ కోరారు. మే 12వ తేదీ రోజున హనుమాన్ పెద్ద జయంతి పండగ ఉన్న కారణంగా ఇప్పటికైనా తొలగించిన హనుమాన్



జండాలని,తోరణాలని మళ్లీ మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటు చేయించాలని శ్రీ క్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షులు గండ్రకోట కుమార్ కోరనైనది.లేనియెడల ములుగు పట్టణ బంద్ కి పిలుపునిస్తామని తెలుపుతూ... కమిషనర్ వారి తీరుని మార్చుకోవాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, హనుమాన్ స్వాములు అనుముల సురేష్, ఇమ్మడి రమేష్, బాణాల రాజు, బైకానీ నటరాజ్ ,చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిరికొండ బలరాం, గాదం కుమార్, కొనుపుల కుమార్, అల్లే శోబన్, భూక్య జవహర్, ఇమ్మడి రాకేష్ యాదవ్, గంగిశెట్టి రాజ్ కుమార్, ఎలుకతుర్తి శ్రీహరి, సూర్యదేవర విశ్వనాథ్, మమన్ యాదవ్, లకావత్ రాజ్ కుమార్, భాష వేన మహేందర్ దొంతి రెడ్డి రవి రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ జనగణనకు ఖమ్మం జిల్లా సిద్ధం... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఖమ్మం, ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ): జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూలి 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు. జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం se.census.gov.in పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు. జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10



అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు. ఈ రోజు ఉదయం ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ORS ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేయర్ మధుకర్ కు వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర ): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సోమవారం మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేయర్ ధరణి మధుగారు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు రావాల్సిన సబ్బులు, నూనె, బట్టలు, చెప్పులు, బ్లౌజులు మరియు ఎండాకాలం తీవ్రంగా ఉన్నందున టోపీలు, కార్పొరేషన్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు 2018-2026 వరకు రావలసిన పిఎఫ్, ఈఎస్ఐ వెంటనే కార్మికుల అకౌంట్లో జమ చేయాలని మేయర్ ని కోరారు. ఎమ్మెల్యే మంచిర్యాలకు రాగానే మీ అకౌంట్లో కోటి 50 లక్షలు అకౌంట్లో జమ చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.విలిన గ్రామాల కార్మికులకు సమాన వేతనం 17 వేల 6 వందలు ఇవ్వాలని కోరగా వచ్చేనెల కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి జూన్ లేదా జులై మాసం నుండి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలపై స్పందించిన మేయర్ కు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం గౌరవ అధ్యక్షులు సుదమల్ల హరికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సోహిల్ ఖాన్, కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్,నస్పూర్ అధ్యక్షులు కొయ్యల వెంకటి,వినన గ్రామాల అధ్యక్షులు చిప్పకుర్తి అశోక్,క్యాషియర్ ఆవుల శ్రీనివాస్, గణేష్, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ అభిర్భావ దినోత్సవం : పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర ): బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నస్పూర్ లో గల జిల్లా పార్టీ కార్యాలయం లో తెలంగాణ తల్లి విగ్రహానికి



పూల మాలలు వేసి నివాళులార్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ పట్టణంలోని బైపాస్ రోడ్ లోగల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27, 2021 న కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా స్థాపించడం జరిగిందన్నారు. కెసిఆర్ అనేక ఆటుపోట్లను ఎదిరించి, తెలంగాణ ప్రజలను ఏకతాటి పైకి తీసుకొచ్చి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా నిలవడం జరిగిందన్నారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందించ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతి సరోజ, తాజుద్దీన్, గంగులు, రఫీ, నగునూరు శ్రీనివాస్, షకీల్, అజిముద్దీన్, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నుండి భద్రాచలం వరకు నూతన బస్ సర్వీస్లు ప్రారంభం

### -ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 27,( విజన్ ఆంధ్ర ): ఇటీవల ఆర్టీసీ కార్మికులు సమ్మె సందర్భంగా మృతి చెందిన శంకర్ గౌడ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన విప్.వేములవాడ రాజన్న క్షేత్రం నుండి నూతన బస్ సర్వీస్లు ప్రారంభం చేసుకోవడం శుభపరిణామంఇటీవల శ్రీశైలం కు నూతన బస్ సర్వీస్లు ప్రారంభం చేసుకున్నాశీ.త్వరలోనే బాసరకు నూతన బస్ సర్వీస్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు.ఆర్టీసీ కార్మికులు సమ్మె జరిగినపుడు వారి సమస్య ను వారి జీవితంగా చూస్తే మరికొందరు దానిని రాజకీయంగా చూసారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 56 రోజుల సమ్మె చేస్తే వారిని సెల్ఫ్ డిస్మిస్ చేస్తా అన్నారు.సుమారు 32 మంది మరణిస్తే వారి కుటుంబ సభ్యులను ఏ బిఆర్ఎస్ నాయకుడువచ్చిపరమర్శించలేదు.ఆనాడు వారికి అండగ కాంగ్రెస్ పార్టీ ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం







ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులు సమస్యలను కేవలం మూడు రోజుల్లోనే ముగింపు చేశారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల బృందం 14 గంటల పాటు ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వాటిని సఫలం చేశారు.ప్రజా ప్రభుత్వం కార్మికుల గౌరవాన్ని కాపాడింది.ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణం బాధాకరం.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి.ఆర్టీసీ మనది మన అందరిది ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలి. సంస్థను కాపాడుతూ దాని మనుగడకు పాటు పడాలి.150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ తో రాజన్న ఆలయ అభివృద్ధి పై ఒక సమావేశం ఏర్పాటు చేసి అబివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరుకి కృషి.ప్రయాణికులు భద్రాచలం బస్ సర్వీస్ లను ఉపయోగించుకోవాలి.

# 140వ మేడే ను విజయవంతం చేయాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఆకుల శ్రీనివాస్**




జనగామ, ఏప్రిల్27(విజన్ ఆంధ్ర): శుక్రవారం జనగామ పట్టణంలో గబ్బెట్ట గోపాల్ రెడ్డి భవనంలో జనగామ జిల్లా ఏఐటీయూసీ సమితి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి చామకూర యాకుబ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో చికాగోలో కార్మికుల తిరుగుబాటులో వేయిల మంది అమర వీరుల త్యాగాల వలన మేడే ఏర్పాటు అయినదని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై ఆంక్షలు విధిస్తూ పెట్టుబడి దారులకు కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మరియు ప్రభుత్వరంగ సంస్థలను మొత్తం ప్రయివేటు పరం చేస్తూ నిరుద్యోగాని పెంచి కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులపై ధరలు పెంచుతున్నారు అని ధరలు తగ్గించాలని పేద మధ్య తరగతి వర్గాలపై మోయలేని భారం వేస్తున్నదని కావున ఈ మేడే ను భవన నిర్మాణ కార్మికులు ,హమాలీ ,బీడీ , ఆటో కార్మికులు , ఆర్టీసీ వివిద రంగాల కార్మికులు జిల్లా వ్యాప్తంగా జెండా కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్ర మాలలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశము లో గుడెల్లి రాజు ,లింగాల రాములు , గోలకొండ నాగరాజు , మరిక్కుకాల సాయిలు ,రావుల సదానందం, మొటే సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు .

# ఇంధన కొరత లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**- మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, ఏప్రిల్ 27( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన కొరత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో జనరేటర్లకు, అంబులెన్సులకు సకాలంలో ఇంధనం అందక సేవలకు ఇబ్బందులు ఏర్పడటం తో పాటు, ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు కూడా ఇంధనం అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, హార్వెస్టర్లు, ట్రాక్టర్లు నిలిచిపోవడంతో పంట కోత పనులకు అంతరాయం కలుగుతున్నాయని చెప్పారు. లారీలకు కూడా డీజిల్ లేకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలింపులు నిలిచిపోయాయని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోజువారీ పనులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులు కూడా రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆటోలు, బస్సులు పరిమితంగా నడవడం వల్ల ప్రజల జీవన విధానం దెబ్బతింటోందన్నారు. చిన్న వ్యాపారులు, సరుకు రవాణాదారులు కూడా ఈ పరిస్థితులతో నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యవసర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు, కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పరిస్థితిని సమీక్షించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలును ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీ అవిర్భావ వేడుకలు

**- తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ బిఆర్ఎస్ పార్టీ**

**- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**



కరీంనగర్(విజన్ఆంధ్రబ్యూరో) ఏప్రిల్27: నేడు భారత రాష్ట్రసమితి పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా.పార్టీ పిలుపుమేరకు నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చింత కుంటలోని పార్టీ జిల్లా కేంద్రంలో బారాస నాయకులతో కలసి గులాబీ జెండాను ఆవిష్కరణ చేసి మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఒక పార్టీ ఉండాలని తలంచి టిఆర్ఎస్ పార్టీ నీ స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సాధించిన రాష్ట్రానికి తొలి ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని పదేళ్ల పాటు అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉంచిన కెసిఆర్ ను మళ్ళీ ప్రజలు ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటారని వారు పేర్కొన్నారు.బిఆర్ ఎస్ పార్టీ నీ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం లో ప్రతి పక్షంగా ఉండి ప్రజలకోసం ఉద్యమిస్తూ.. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటున్న ఏకైక పార్టీ బిఆర్ ఎస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో.. బిఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు, కార్పొరేటర్లు , గుగ్గిళ్ళ జయశ్రీ, నలువాల పుష్పలత-రవీందర్, అలీ, గడ్డి ప్రదీప్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పార్టీ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగరమైనార్టీ విభాగం అధ్యక్షుడు మీర్ సౌకత్ అలీ, బిఆర్ఎస్వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జులు బారాస నాయకులు, పార్టీ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ, మహిళా శ్రేయస్సు యాంటీ డ్రగ్స్ వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 27 జిల్లాలో బాలల సంరక్షణ, మహిళా శ్రేయస్సు, యువతలో యాంటీ డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన పెంపు లక్ష్యంగా 27.04.2026 నుండి 02.05.2026 వరకు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ వీక్ కార్యక్రమం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, యువత సంక్షేమం కోసం పలు విభాగాలు సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 28.04.2026న మండల స్థాయిలో టీనేజ్ గర్భధారణ, పారిపోయే కేసులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఇందులో ఆరోగ్య, న్యాయ అవగాహనతో పాటు కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. 29 న సైబర్ భద్రతపై ఐడిఓసిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై సూచనలు అందించబడతాయని అన్నారు. 30.04.2026న అనాథ మరియు సంరక్షణ అవసరమున్న పిల్లల గుర్తింపుకు మండల స్థాయిలో సర్వే నిర్వహించబడుతుందని, జువెనైల్ జస్టిస్ చట్టం కింద చర్యలు, పిల్లల రక్షణ విధానాలపై అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. 01.05.2026న ఐడిఓసి కార్యాలయంలో దత్తత మరియు ఫోస్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. 02.05.2026న జిల్లా కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ, విద్యార్థులకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు. జిల్లా ప్రజలు ఈ చైల్డ్ వీక్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని బాలల సంరక్షణ, మహిళా సాధికారత, యువత అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, వైద్య శాఖ అధికారి డా మధుసూదన్, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఆర్డిఓ హరికృష్ణ, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పిల్లల భద్రతకు భరోసా టీమ్ సేవలు ఎస్ఐ స్వప్న కుమారి



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 27 మహిళలకు పిల్లల భద్రతకు భరోసా టీం సేవలు సద్వినియోగం చేసుకోవాలని భరోసా టీం ఎస్సై స్వప్న కుమారి ప్రజలకు సూచించారు.సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూపాలపల్లి జిల్లా షీ టీమ్,భరోసా టీం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రామ్ నగర్,భూపాలపల్లి బస్టాండ్,అంబేద్కర్ జంక్షన్ ప్రాంతాలలో మహిళా,పిల్లల భద్రత పై అత్యవసర సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్లు విజయలక్ష్మి,అశోక్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్,ఆర్డీవో హరికృష్ణ,డీఈవో రాజేందర్ ఆధ్వర్యంలో అవగాహన వారోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహిళల భద్రత,లింగ సమానత్వం,బాలల రక్షణ, పితృస్వామ్యం, మహిళలపై వివక్ష,లింగ వివక్ష,హింసాత్మక చర్యలు, సైబర్ నేరాలు, సైబర్ బుల్లీయింగ్ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100,112,1930,1098 నంబర్లను సంప్రదించాలని,సమస్యలు ఎదురైనప్పుడు భూపాలపల్లి షీ టీం ను 8712658162 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలు,పిల్లల భద్రత కోసం షీ టీమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఏప్రిల్ 27 నుండి మే 11 వరకు పిల్లలు,మహిళా భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భరోసా ఎస్ఐ స్వప్న కుమారి, భరోసా మహిళా పోలీసులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దత్తత చట్టరీత్యా నేరం

**- అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం - కలెక్టర్ బి.చంద్రశేఖర్.**




నలగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర) : అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల27నుండి మే2 వరకు బాలల భద్రత& రక్షణ,మత్తు పదార్థాలకు"నోచెప్పండి"అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సోమవారంమహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలసి వస్తే తప్పనిసరిగా చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని,ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టపరమైన విధానాలను అనుసరించాలని తెలిపారు.మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం(బాలరక్ష భవన్,ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధి,నల్లగొండ)ను సంప్రదించాలని కోరారు.జిల్లాలో దత్తతపై అవగాహన పెంచేందుకు కలెక్టరేట్‌తో పాటు,బస్టాండ్,రైల్వే స్టేషన్లలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా,నకిరేకల్, చిట్యాల,నాగార్జునసాగర్, చండూరు వంటి పట్టణాల్లో జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో దత్తతపై ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె.గణేష్,జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్,చారుమతి చైల్డ్ కేర్ సంస్థ నిర్వాహకులు నాగసేనారెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది,బాలసదనం, శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో పెరిక కులస్తులు పాల్గొనాలి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ) : ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 29వ తేదీన జరిగే పూజా కార్యక్రమాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కులస్తులందరూ పాల్గొనాలని ప్రొఫెసర్ వడ్డే రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ వడ్డె రవీందర్ మాట్లాడుతూ శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ ఉత్సవాలలో భాగంగా జరిగే పూజా కార్యక్రమంలో పెరిక కుల బంధువులు, ప్రత్యేక పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ, అందులో భాగంగా ఈనెల 29వ తేదీన పెరక కుల సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ వడ్డే రవీందర్ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పెరిక కులస్తులు అంతా పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరిక కులం రాష్ట్ర సలహాదారుడు చింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు కీత విజయ్ కుమార్, హనుమకొండ, వరంగల్ జిల్లాల పెరికకుల సంఘం అధ్యక్షులు అచ్చ వినోద్ కుమార్, అల్లం రాజేష్ వర్మ, నాయకులు చింతం యాదగిరి, పోతరాజు రాజేశ్వరరావు, రామినేని రాజేష్, బాలుగొడ్డు శ్రీనివాస్, సోమిశెట్టి శ్రీనివాస్, చుంచు రమేష్ వర్మ, దొమ్మాటి శ్రీకాంత్, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయంతోనే అధిక ఆదాయం

**- గ్రామ స్థాయికి శాస్త్రవేత్తలు రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకం**

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27( విజన్ ఆంధ్ర) : ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మొదటి కార్యక్రమంగా రైతుల కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనం అందించేందుకు శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వెళ్లేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని తెలిపారు. రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎంత ఎరువు వాడాలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలి వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను తెలుసు కోవాలని సూచించారు. వచ్చే మే నెలలో గోద్రేజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, గోద్రేజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ నర్సరీ స్థాపించేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. గత పది సంవత్సరాల్లో యాంత్రీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, ఆ నిధులను ఎలా వినియోగించుకోవాలో రైతులే సూచనలు ఇవ్వాలని కోరారు. రఘునాథపాలెం మండలం తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని, రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల పాటు 51 వేల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పంట 40 సంవత్సరాల పాటు ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో పత్తి, మిర్చి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చన్నారు. ఈ పంటకు మార్కెట్ సమస్యలు, కోతుల సమస్యలు ఉండవని తెలిపారు. రైతులు వక్క, జాజి, కోకో వంటి పంటలపై కూడా దృష్టి పెట్టాలని, మంచి ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతుల సందేహాలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆహార భద్రత చాలా కీలక అంశంగా మారనుందని, పెరుగుతున్న జనాభా, భూసారం తగ్గడం వంటి సమస్యలు కీలకం కానున్నాయని అన్నారు. వ్యవసాయం సరైన పరిజ్ఞానంతో చేయగలిగితే ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు యూరియా వాడకం వీలైనంత వరకు తగ్గించాలని అన్నారు. మన వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్వయంగా రైతేనని, ఆయన పంట పొలాలలో యూరియా వినియోగించడం జరగదని, ఆర్గానిక్ ఫార్మింగ్‌తో మంచి లాభాలు ఉంటాయని అన్నారు. రసాయనాలతో పండించిన పంటలు తినడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మనం తినే ఆహారం కలుషితం కావద్దని, నేడు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వచ్చిన మేధావులు వచ్చారని, రైతులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాన్ని నైపుణ్యంతో ఛేదించాలి

**- ఆయుధం వినియోగంలో కచ్చితంగా ఉండాలి**

**- వార్షిక మొబిలైజేషన్ శిక్షణ ముగింపు**

**- జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ) : నిర్దేశిత లక్ష్యాన్ని కచ్చితంగా ఆయుధాన్ని వినియోగించాలని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా సూచించారు. సోమవారం కొత్రేపల్లిలోని ఫైరింగ్ రేంజ్ నందు, వార్షిక మొబిలైజేషన్ ముగింపు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని సీనియర్ పోలీసు అధికారులు ఎస్‌హెచ్ఓలు ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఫైరింగ్ ప్రాక్టీస్ లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హాజరై, అధికారుల ఫైరింగ్ ను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ, ఎస్పీ కూడా వివిధ రకాల తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఆయుధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించే సామర్థ్యం పోలీసు సిబ్బందిలో ఉండాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రతి పోలీసు అధికారి ఆయుధాల వినియోగంపై పూర్తి ప్రావీణ్యం సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. సీనియర్ అధికారులు ఎస్‌హెచ్ఓలు తమ సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌పై పూర్తి అవగాహన కల్పించాలని, ఫైరింగ్ గ్రౌండ్‌లో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతను కాపాడటంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, అందుకు అవసరమైన శిక్షణను నిరంతరం అభ్యసించడం ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. తుపాకుల దగ్గర పెట్టుకొని విధులు నిర్వహించే అధికారులు తగు జాగ్రతలు పాటించాలని, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు పోలీసుల ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, తద్వారా శాంతిభద్రతల పరిరక్షణ సులువవుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తత, క్రమశిక్షణ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిసిఆర్బి డిఎస్పి జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, వికారాబాద్ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్పి యాదయ్య, పరిగి డిఎస్పి శ్రీనివాస్, జిల్లా ఏఆర్ డిఎస్పీ వీరేష్,సిఐ లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేవలం కుల గణన చేస్తే సరిపోదు, జనాభా నిష్పత్తి ప్రకారం దేశ సంపదను పంచాలి

**:జె ఏ సీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్.**



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 27 జనాభా కు అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లలో వాటా దక్కితే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐకాస చైర్మన్, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ కూడలిలో ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ బుచ్చయ్య అధ్య క్షతన బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐకాస నాయ కుల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశారదన్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కులాలను లెక్క పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. కుల గణనలో జనాభా నిష్పత్తి ప్రకారం దేశ సంపదను, భూమిని, రాజ్యాధికారాన్ని పంపిణీ చేయాలని గుర్తుచేశారు. రాష్ట్రంలో ముఖ్యమైన పదవులన్నీ అగ్రవర్ణాలకే ఇస్తున్నారని, గత ప్రభుత్వాలు కూడా ఇదే బాటలో పయణించాయని ఆరోపించారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం దక్కే వరకు తమపోరాటం ఆగదని హెచ్చరించారు. సమావేశంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ నాదం కుమారస్వామి, ఐకాస రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్, ఎల్ హెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్, నాయకులు కొత్తూరి రవీందర్, చంద్రగిరి శంకర్, బి. సత్యనారాయణ,, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాయిబాబా తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉంది

## - ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై,మీడియాతో మాట్లాడిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాజకీయంగా ప్రశ్నించడం సహజమని, కానీ శవ రాజకీయం చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని పేర్కొన్నారు. ఇటీవల మరణించిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. బీజేపీ నేతలు, ముఖ్యంగా బండి సంజయ్, ఆ కుటుంబానికి కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఎలాంటి లాభం చేకూరలేదని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కేవలం 30 రోజులు కూడా ప్రభుత్వం నిలబడలేదని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం మాత్రం గంటల వ్యవధిలోనే ఆర్టీసీ కార్మికులకు అండగా నిలిచిందని తెలిపారు. చర్చల సమయంలో కూడా ప్రత్యర్థి పార్టీల రాజకీయ దురుద్దేశం బయటపడిందని పేర్కొన్నారు. శవ రాజకీయం, మత రాజకీయం చేయడం బీజేపీకి అలవాటైందని ఆరోపించారు. అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితిలో ఉన్న వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని అన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం గతంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో బీజేపీ పరిస్థితి మరింత దిగజారుతుందని, "డబుల్ ఇంజన్" కాదు, ఉన్న ఇంజన్ కూడా పోతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి బీజేపీ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ సమ్మెపై మాట్లాడితే ప్రజలు అంగీకరించరని, గతంలో వారి పాలనలో ఆర్టీసీ ఆస్తులు అమ్ముకున్నారని గుర్తుచేశారు. వరంగల్ జిల్లా ఆర్టీసీ కార్మికుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ద‌ప్రత్యర్థి పార్టీల నేతలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నప్పటికీ అవి నిజాలు కావని, ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత 20 ఏళ్లుగా జిల్లాను అభివృద్ధిలో వెనక్కి నెట్టిన నాయకులు మళ్లీ కపట వేషాలతో ముందుకు వస్తున్నారని హెచ్చరించారు. ఏ సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ మన చౌదరి,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా, 27-ఏప్రిల్ 2026 రోజున జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల చట్టాలపై ప్రచార రథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్, అహ్మద్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామ గ్రామాన, వాడ వాడల్లో ప్రచారంలో భాగంగా బాల్య వివాహాల గురించి, అక్రమ దత్తత గురించి, బాలలపై జరిగే లైంగిక వేధింపుల గురించి, ప్రచారం చేస్తూ ఎక్కడైనా పిల్లలపై అఘాయిత్యాలు జరిగితే వెంటనే 1098 కి సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్ కు స్వస్తి చెప్పండి డ్రగ్స్ కు దూరంగా ఉండండి, మాదకద్రవ్యాలను పిల్లలు దూరంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 67 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఉండగా, మొత్తం1800 పిల్లలు ఉన్నారు. ఇందులో అనాధ పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలు, కులధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్స్, సదరన్ సర్టిఫికెట్లను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి పిల్లలకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, జిల్లా కార్మిక శాఖ బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి , సిడబ్ల్యూసీ మెంబర్ రామ్మోహన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన ట్రైనీ ఐఏఎస్ సాయి శివాని



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లాకు శిక్షణలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సోమవారం హన్మకొండ కలెక్టరేట్లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పలువురు అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షణ కాలంలో భాగంగా పరిపాలన, రెవెన్యూ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందేందుకు ట్రైనీ కలెక్టర్ సాయి శివాని వివిధ శాఖల పనితీరును పరిశీలించనున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## - హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలతో పాటు ట్రైనీ ఐఏఎస్ సాయి శివానీ, జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు మున్సిపల్, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, ఇతర శాఖలకు సంబంధించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 162 అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సుస్థిర వ్యవసాయ విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 24వ తేదీ వరకు జిల్లాలోని 23 మండలాల్లో నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు నేరుగా గ్రామాలకు వెళ్లి రైతులకు ఆధునిక మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, అవసరం మేరకే రసాయనాలను వినియోగించి ప్రకృతిని సంరక్షించడం, పంట మార్పిడిని పాటించడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని కొనసాగించడం వంటి అంశాలపై వివరంగా తెలియజేస్తారు. అదేవిధంగా మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందడం, సాగునీటిని ఆదా చేసి భావితరాలకు వనరులను అందించడం, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందడం వంటి ముఖ్యమైన సూచనలు కూడా రైతులకు అందజేస్తారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల సూచనలు అమలు చేస్తే మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థికంగా బలపడగలరని కలెక్టర్ అంకిత్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త భరత్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జ్ బాధ్యతలు తీసుకున్న సంకేత్ మిత్రా....



అసిఫాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 27.: గత మూడు సంవత్సరాల నుండి ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస బదిలీపై మేడిచర్ల కోటుకు ట్రాన్స్ఫర్ అయి సీనియర్ సివిల్ జడ్జ్ యువ రాజా వెళ్లిన తదనంతరం,ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ సంకేత్ మిత్రా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఈ ఈరోజు ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ సాంకేత్ మిత్ర కు న్యావదుల ఇంట్రొడక్షన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు భువనగిరి సతీష్ బాబు మాట్లాడుతూ ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంచివారు,ఎన్నడూ కూడా కేస్ డిస్పోజల్ విషయంలో న్యాయమూర్తికి ఇబ్బందులు చేయరని, బార్ అండ్ బెంచ్ సాఫీగా నడిచే విధంగాక న్యావదులు పనిచేస్తారని తెలియజేయడం జరిగింది,ఆ తర్వాత సీనియర్ న్యాయవాదులు తాటిపల్లి సురేష్ , ముక్త సురేష్ , మరియు చంద్రకుమార్ పలువురు న్యాయవాదు మాట్లాడడం జరిగింది, ఆ తర్వాత గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి అనంత లక్ష్మి మాట్లాడ్డం జరిగింది,ఆఖరున బదిలీపై వచ్చిన సీనియర్ సివిల్ జడ్జ్ సంకేత్ మిత్ర మాట్లాడుతూ ఆసిఫాబాద్ బారిసోసియేషన్ న్యాయవాదులు కేసు డిస్పోజల్ విషయంలో వెనకపోరని వినడం జరిగింది, అదేవిధంగా పెండింగ్లో ఉన్న కేసులు డిస్పోజల్ విషయంలో న్యాయవాదులందరూ కోపరేట్ చేయాలని కోరడం జరిగింది,బార్ అండ్ బెంచ్ సక్రమంగా పనిచేసినప్పుడు కక్షిదారులకు సకాలంలో సరైన న్యాయం చేసిన వారు అవుదామని, కలిసి పని చేద్దాం, అవసరం ఉన్న ప్రజలకు సత్వర న్యాయాన్ని అందిద్దామని తెలియజేశారు. ఇట్టి సమావేశం లో సీనియర్ న్యాయవాదులైన తాటిపెల్లి సురేష్ , ముక్త సురేష్ , డి వెంకటేశ్వర్ , జగన్ మోహన్ , జై శ్యామ్ , చంద్రకుమార్ , రాజు రెడ్డి ,చరణ్ తేజ ,విద్యాసాగర్ ,యాహయ్య బిన్ ఉబేద్ , వికిల్ ,పూజ, లక్ష్మీపతి మరియు రిజిస్టర్ గుమస్తాల సంఘం అధ్యక్షులు శివ చందు ముక్రం ఖాన్ వెంకటేష్ శ్రీరాం శంకర్ తదితరులు పాల్గొన్నారు

# 2 బిహెచ్ కె హౌసింగ్ పథకాల పురోగతి పై కీలక సమీక్ష

## - మంత్రి పొంగిలేటి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 27 (విజన్ఆంధ్ర) : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్ కె హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, 2 బి హెచ్ కె పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ ఉపశమనం కోసం కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

## - సీజనల్ వ్యాధుల నివారణ

## హెచ్‌పీవీ టీకాపై అవగాహనకు ప్రాధాన్యం

## - జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల నేపథ్యంలో, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి అందుబాటు, వడదెబ్బ నివారణ చర్యలు, అలాగే హెచ్‌పీవీ టీకాపై అవగాహన అంశాలపై కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన రహదారులు, బస్ స్టాండ్లు, ప్రజా రద్దీ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ బాధితులకు ఉపశమనం కలిగేలా ప్రధాన కూడళ్లలో కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, కూలర్లు, ఫ్యాన్లు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనిస్థలాల్లో కార్మికులకు తప్పనిసరిగా నీడ ఏర్పాటుకు షామియానాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ఆశా వర్కర్ల, పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమృద్ధిగా నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు వెంటనే ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో వేసవి జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించి, తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, మధ్యాహ్న సమయంలో బయట తిరగకపోవడం వంటి సూచనలు ప్రజలకు చేరవేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. డ్రైనేజీల శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ నెలను యాంటీ మలేరియా మాసంగా, జూలై నెలను యాంటీ డెంగ్యూ మాసంగా నిర్వహిస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాలికల ఆరోగ్య రక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెచ్‌పీవీ టీకాపై అపోహలు తొలగించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ టీకా 2006 సంవత్సరం నుంచే వినియోగంలో ఉందని, దీని భద్రత మరియు ప్రభావం అనేక అధ్యయనాల ద్వారా నిరూపితమైందని తెలిపారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు బాలికలందరికీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఈ టీకా అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవో మధు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి



దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో పరిష్కారం అందించేలా చర్యలు పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## - జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి డిజిటల్ జనగణన నమోదు కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, సోమవారం రోజున కలెక్టర్ అంకిత్ తన నివాసంలో స్వయంగా స్వీయ గణన విధానంలో తన కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసిన వారు నమోదు సమయంలో పొందిన యూనిక్ ఐడీ నంబర్‌ను తెలియజేయాలని అన్నారు. స్వీయ గణన చేసిన ప్రతి ఒక్కరు తమకు వచ్చిన ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తద్వారా ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండవచ్చని తెలిపారు. జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైందని పేర్కొంటూ, జిల్లా ప్రజలు బాధ్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు. జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

## - తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి,




మేడ్చల్ మల్లికాజిగిరి జిల్లా ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం మేడ్చల్ పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ, ప్రతిరోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, మెడిసిన్ స్టోరేజ్ ఏరియాను తనిఖీ చేసి, అక్కడ ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ముఖ్యంగా ట్యాబ్లెట్ల ఎక్స్‌పైరీ డేట్లను స్వయంగా తనిఖీ చేసి, నాణ్యమైన మందులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి, వారికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు సిబ్బందికి ఉపయోగపడే విధంగా అదనపు వాష్‌రూమ్ సౌకర్యం కల్పించాలని సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని, త్వరలోనే వాష్‌రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణన నమోదు చేసుకున్న ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( విజన్ ఆంధ్ర ) : జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ )లో పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిన్నటి నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా నేడు బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగణన వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

## మే 3 న నీట్ ప్రవేశ పరిక్షకు పకడ్బంది ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ హరిత**

విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్: 27 మే 3 న నిర్వహించే నీట్ ప్రవేశ పరిక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ ద్వారా నిర్వహించే వైద్య విద్యను అబ్యాసించే విద్యార్థులకు జాతీయ,అర్హత ప్రవేశ పరిక్ష నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో పరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా నుండి 316 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరౌతారని తెలిపారు. పరిక్ష మధ్యాహ్నము 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని పరిక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణిత సమయానికి ముందే పరిక్ష కేంద్రానికి చేరుకోవలన్నారు. పరిక్ష కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షను పటిష్ట బందోబస్తు మద్య నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

## ఎన్‌సీడబ్ల్యూప క్వార్టర్స్ కౌన్సెలింగ్‌లో ఎంపికైన ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ ఆర్డర్ల అందజేత



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : 23-04-2026న నిర్వహించిన ఎన్‌సీడబ్ల్యూఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌కు సంబంధించి, సోమవారం సూపర్వైజర్ సిబ్బందికి జనరల్ మేనేజర్ , హౌస్ అలాట్‌మెంట్ కమిటీ మరియు యూనియన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ పొందిన కొంతమంది ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ ఆర్డర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సంస్థ కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని, విధుల పట్ల మరింత నిబద్ధతతో పనిచేస్తూ సంస్థ ఉత్పత్తి వృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం మరియు నివాస సౌకర్యాల మెరుగుదల కోసం సింగరేణి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, అర్హత, సీనియారిటీ మరియు కేటగిరి ప్రమాణాల ఆధారంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన ఉద్యోగులకు న్యాయబద్ధంగా క్వార్టర్స్ కేటాయించడం ద్వారా సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. హౌస్ అలాట్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు యూనియన్ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం సాఫల్యవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు , ఎ జి ఎం (పర్సనల్) మోహన్‌రావు , ఎ జి ఎం (సివిల్) రామకృష్ణ , ఎ ఐ టి యు సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య , ఐ ఎన్ టి యు సి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ , ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 98 దరఖాస్తులు వచ్చాయి వాటిని వెంటనే పరిష్కరించాలి



సిద్దిపేట 27 ఏప్రిల్ 2026 : సిద్దిపేట జిల్లా కేంద్రంలోప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లాకార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకుసూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 98 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్**



విజన్ ఆంధ్ర ఆసఫాబాద్ ఏప్రిల్: 27 ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. వాంకిడి మండలం ఇందాని గ్రామానికి చెందిన బోర్కుటే భారతి తనకు ఒంటరి మహిళ పింఛను మంజూరి గురించి ధరఖాస్తు. కాగజ్ నగర్ పట్టణం నౌగాం బస్తీకి చెందిన ఇమాంబీ తనకు వితంతువు పింఛను మంజూరి గురించి దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెడిన కుమ్రం నిర్మల తమకు పూర్వికుల నుండి వచ్చిన భూమిని ఇతరులు ఆక్రమించి సాగు చేస్తున్నందున చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన వైరాగడే లక్ష్మి తన పట్టా భూమిని నిషేదిత జాబితా నుండి తొలగించి రైతు బందు యిప్పించుట కొరకు ధరఖాస్తు. తిర్యాణి మండలం దుగ్గాపూర్ గ్రామానికి చెందిన రంగు కిరణ్ తమ భూమిని కొలతలు చేయుట గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణి కార్యక్రమములో అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్



బోడుప్పల్,ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) : మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్లలో నిర్వహించిన బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వామి కళ్యాణ మహోత్సవం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని తెలిపారు. ఈ ఉత్సవం భక్తి, సంప్రదాయం,ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద కురుమలు పర్వతాలు కురుమ,చీర వెంకటేష్ కురుమ,ఆసర్ల బీరప్ప కురుమ,రామగళ్ళ నర్సింగరావు,తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే

**- బోడుప్పల్ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



బోడుప్పల్,ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) : అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్ని బోడుప్పల్ నగర బీఅర్ఎస్ అధ్యక్షుడు,మాజీ జెడ్పిటీసీ మంద సంజీవరెడ్డి అన్నారు. బోడుప్పల్ సర్కిల్ లోని పార్టీ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈమేరకు మంద సంజీవరెడ్డి మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి అన్ని వర్గాలను ఏకం చేశారని పేర్కొన్నారు.ఇప్పటికీ ఎప్పటికి తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ రక్ష అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎప్పటికీ అండగా నిలబడుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్న ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ నాయకులు కొత్త రవిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి,బోమ్మక్ విశ్వనాథ్,కొత్త చక్రపాణి గౌడ్,జడిగె రమేష్ యాదవ్,కాటం రాజిరెడ్డి,బందారపు శ్రీదర్ గౌడ్,రాసాల మహేష్ యాదవ్,బందారపు నగేష్ గౌడ్,ఏంఎ ఆలీం,ఏనుగు ప్రతాప్ రెడ్డి,తాల్క శత్రజ్ఞ, బోడగళ్ల సదానంద్,యూత్ నాయకులు ఉప్పరి విజయ్,బోల్లం శశి,తదితరులు పాల్గోన్నారు.

## యువతి యువకులు స్వయం సమృద్ధి సాధించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 27, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా, ఆఫ్టర్ కేర్ 211 పిల్లలు 67 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 27-ఏప్రిల్ 2026 రోజున జాన్ ఫౌండేషన్ బాలుర ఆశ్రమం ఆధ్వర్యంలో ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా, యువతకు సంరక్షణ అనంతరం మద్దతు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ నుండి బయటకు వచ్చే 18 సంవత్సరాల పైబడిన యువతకు మార్గదర్శనం, నివాసం నైపుణ్యభివృద్ధి, జీవనోపాధి కల్పన, గురించి తెలియజేస్తూ ,ఇట్టి కార్యక్రమంలో బాలలకు జనన ధ్రువీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలకు పంపిణీ తో పాటు పిల్లలు సమాజంలో స్థిరపడేందుకు అవసరమైన మద్దతు అందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం అని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువతి యువకులు స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న నైపుణ్య శిక్షణలో వినియోగించుకుంటూ, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారూ, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, పిల్లల సంరక్షణ సేవలు భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప్పల్ మండలం తహసిల్దార్ పుల్ సింగ్, డిప్యూటీ డిఎంహెచ్వో కీసర డివిజన్ సత్యవతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ రాజారెడ్డి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, డాన్ బాస్కో నిర్వహకులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫీర్జాదిగూడలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బోడుప్పల్,ఏప్రిల్ 27(విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్‌ల పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గోని జెండా ఆవిష్కరించారు.ఈ మేరకు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అపారమైన త్యాగాలు, పోరాట స్ఫూర్తి, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, అభివృద్ధి దిశగా పార్టీ తీసుకున్న నిర్ణయాలను విశదీకరించారు.అలాగే, కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ ఆలోచనలను, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు పైళ్ళ ప్రభాకర్ రెడ్డ, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, కందుకూరి ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, కిరణ్ నాయక్, స్మార్ట్ సతీష్, వెంకట్, శంకర్ గౌడ్, చిర్ర సంతోష్,సోమేష్, రామకృష్ణ, నర్సిరెడ్డి, మేడబోయిన విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి, అక్కల శ్రీనివాస్, మల్లం వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్, సత్యం, శ్యామల నర్సింహా, శంకరయ్య, ఉపేందర్, పాశం నరేందర్ రెడ్డి, కళ్యాణి, సావిత్రి, సరస్వతి, ఇందిర, వాణి, వెంకన్న, పన్నబాయ్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జాతీయ స్థాయి లో ఎంతో ప్రాధాన్యత కలిగిన నీట్ పరీక్షను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- :అదనపు కలెక్టర్ అశోక్ కుమార్.**



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 27 నీట్ పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయంలో పోలీస్, విద్యా, రవాణా, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలల్లో రెండు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 374 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలలో 134 మంది హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయబడినదని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులపై దిశానిర్దేశం చేశారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రశ్న, జవాబు పత్రాలను క్లోస్డ్ వాహనంలో పోలీస్ భద్రత మధ్య తరలించాలని సూచించారు. వైద్య శాఖ ద్వారా ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స, అంబులెన్స్ సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా అత్యవసర పరిస్థితులలో సేవలు అందించేందుకు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్షల రోజున అభ్యర్థులకు రాకపోకల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు పరీక్ష రోజున మూసివేయాలని తెలిపారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు ఉదయం 11 గంటల నుండి అనుమతి ఇస్తారని ముందుగా చేరుకుని, నిబంధనలు పాటించాలని సూచించారు. జిల్లాలో నీట్ 2026 పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఎస్పీ సంపత్ రావు, రవాణా అధికారి సంధాని, డీఈఓ రాజేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, నోడల్ అధికారి డా రమణా రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసులు, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్త ట్రాక్టర్ మోడళ్లను విడుదల చేసిన ఎస్కార్ట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (విజన్ ఆంధ్ర) : వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల రంగంలో అగ్రగామిగా ఉన్న ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ తన పవర్‌ట్రాక్ బ్రాండ్ కింద సరికొత్త డిజిట్రాక్ సిరీస్ ట్రాక్టర్లను మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్లు ఎస్కార్ట్స్ కుబోటా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నందా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటో, ట్రాక్టర్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రా తోకలసి ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగానే ఎస్కార్ట్స్ కుబోటా డిజిట్రాక్‌ను పూర్తి సిరీస్‌గా విస్తరించి మూడు కొత్త ట్రాక్టర్ మోడళ్లను విడుదల చేసిననట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో కంపెనీ తన పాత డిజిట్రాక్ శ్రేణిని కేవలం 2 మోడళ్ల నుండి 5 మోడళ్ల సమగ్ర సిరీస్‌గా విస్తరించిందని పేర్కొన్నారు. ఈ కొత్త ట్రాక్టర్లు 45 నుండి 55 హెచ్.పీ విభాగంలో 4 వీల్ డ్రైవ్ మోడల్‌తో సహా అందుబాటులో ఉంటుందని తెలిపారు.




## 30 వ వార్డులలో కోతుల బీభత్సం



భూపాలపల్లి జిల్లా 27 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులో కోతుల బీభత్సం సృష్టించి ఇండ్లలో ఉన్న వస్తువులను మరియు జనాలను కరవడం జరుగుతుంది, రహదారి వెంబడ వెళ్లే బెదిరిస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో ఆ కాలనీవాసులు కోతులను పట్టి అడివిలో వదిలేయాలంటూ కమిషనర్ ని కలిసి 30 వ వార్డు కౌన్సిలర్ బొడ్డు అశోక్ మాట్లాడి మెమొరండం ఇవ్వడం జరిగినది సానుకూలంగా స్పందించిన కమిషనర్ అతి త్వరలోనే కోతులను పట్టుకుని అడవిలో వదిలేసే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో తిరుపతి,పాడి మహేందర్ రెడ్డి,లింగయ, పి. రాజేశ్వర్ రావు,వేముల భాస్కర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## కరీంనగర్ శాతవాహన ఆధ్వర్యంలో ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ వర్క్ షాప్ నిర్వహణ విజయవంతం



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 27.కరీంనగర్ పట్టణంలోని తారక హోటల్లో జెసిఐ కరీంనగర్ శాతవాహన ఆధ్వర్యంలో ఎఫెక్ట్ పబ్లిక్ స్పీకింగ్ కోర్స్ పై వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోట అకాడమీ చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరీంనగర్లో ఎఫెక్ట్ పబ్లిక్ కోర్స్ ట్రైనింగ్ వర్క్ షాప్ నిర్వహించడం నిర్వాహకులు అయిన చాప్టర్ ప్రెసిడెంట్‌జీవీ ఆవుల సుధాకర్ మరియు టీం ను అభినందించారు. ఇలాంటి ట్రైనింగ్లు ఈరోజుల్లో చాలామందికి అవసరం ఉంది కావున ఇలాంటి కోర్సును వినియోగం చేసుకొని వారి లైఫ్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ వర్క్ షాపు విజయవంతంగా రెండు రోజులు జరపడం వలన చాలామంది అనేక స్కిల్స్ డెవలప్ చేసుకోవడం జరిగింది అనంతరం వారికి జోనల్ వైస్ ప్రెసిడెంట్ గుండం మహేందర్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో జెసిఐ కరీంనగర్ శాతవాహన ప్రెసిడెంట్ ఆవుల సుధాకర్ ఫాస్ట్ ఐ పి పి సయ్యం సాయిబాబు ఫ్యాకల్టీ ఫణీంద్ర అపర్ణ రెడ్డి జాన్ వెజ్ ప్రెసిడెంట్ మహేందర్,బిజినెస్ డైరెక్టర్ కండెం జాహ్నవి ప్రాజెక్ట్ చైర్మన్ గంగుల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం

**- 60 శాతం ఉన్న బీసీలను 15 శాతం తక్కువగా చూపడం సరైంది కాదు**

**- మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి గాదె సత్యం**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27,(విజన్ ఆంధ్ర ) : కాకతీయుల కాలం నుండే మున్నూరు కాపులున్నారని, ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాదని,రాష్ట్ర జనాభాలో 69 శాతం పైగ ఉన్న బీసీలను 15 శాతం తక్కువగా చూపడం సరైంది కాదని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి గాదె సత్యనారాయణ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అయన నివాసం లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమావేశంలో అయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎంతో కొంత న్యాయం జరిగిందని, కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో మున్నూరు కాపులకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ప్రతి ఒక్క కాపు బిడ్డ ఆవేదన వ్యక్తం చెందుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం లో ఒక్కరోజు సమగ్ర సర్వేలో 9శాతం అని, అంటే 36 లక్షల జనాభా అని, కాదు మా జనాభా 40 లక్షల పైనే అని చెబితే ఇప్పుడు లేదు లేదు కేవలం 13 లక్షల జనాభా గా చూపెట్టడం సరైంది కాదన్నారు.బీసీలను అనగాదొక్కెందుకు అగ్రవర్ణ కులాలు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన అట్టడుగు స్థాయికి చెందిన ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అండగా ఉండాల్సిన అవసరం మనపై ఉందన్నారు. అమాయకులమైన బిసిలం ఎక్కడ గొంతెత్తకుండ అగ్రవర్ణాల వద్దనే అన్ని పదవులు ఉంచుకొని ఆర్థికంగా, రాజకీయంగా ఏదైనా వాళ్ల చేతుల్లోనే ఉందన్నారు. అంతా తమ ఇష్టమేనని మేం చెప్పిందే వేదం అన్నట్టుగా చేసిందే చట్టం అన్నట్టుగా అనుకుంటున్నారో అది తప్పు అని నిరూపించాల్సిన బాధ్యత ప్రతి మున్నూరు కాపు బిడ్డపై ఉందన్నారు. అంతేకాదు కేవలం మున్నూరు కాపులే కాకుండా గొల్ల కురుమ, గౌడ, యాదవ అనేక బీసీ కులాలు 60 శాతం పైన ఉన్న బీసీలను 15 శాతం తక్కువగా చూపించడం అంటే మనపై ఎంత అన్యాయం జరుగుతుందో ఇప్పుడైనా మేల్కోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రాష్ట్ర కార్యదర్శి గా, ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జీగా నియమించారని,పైలెట్ ప్రాజెక్టు కింద ఆసిఫాబాద్ జిల్లను అక్కడి కుల పెద్దల సహకారంతో గ్రామస్థాయి లో మన జనాభా ఎంత ఉందో తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తమన్నారు.ఏ ఒక్కరో చేస్తే కాదని ఫలాలు భవిష్యత్తు తరాలకు అందుతాయన్నారు. ఐక్యత తో ఉండి మనకు మనం నిరూపించుకోవలన్నారు. అనంతరం గాదె సత్యం ను ఘనంగా సన్మానించారు.

## గుండెపోటుతో మరణించిన ఏఆర్ఎస్సై కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 28(విజన్ ఆంధ్ర) : జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో ₹1,00,000 (లక్ష రూపాయలు) నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విధుల ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరీక్షలు, సరైన జీవనశైలి పాటించడం ఎంతో అవసరమని తెలిపారు. మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.